౬౧. మూడుకోసుల విస్తీర్ణమున్ను హవేలీలున్ను కలిగిన నగరమనే గొప్ప పట్టములో వీరు ప్రవేశించగానే, అక్కడ క్షేమంగా వుండి విశేషించి జనులు అకస్మాత్తుగా తమకు ఈ ప్రకారం ఆపద వచ్చినందుకు, తమయొక్క యావత్తు సామానులు విడిచిపెట్టి కనుమ దిగిపోయిరి. తర్వాత యావత్తు సైన్యమును అక్కడ వున్న జనులను దోచుకొని లభ్యమయిన రూకలు తీసుకుని రాజాగారి నగరు తగులబెట్టిరి. ఇది బహాదరుగారు చూచి అక్కడ నిలుచుని చాలామందిని స్తోమంచేసి నీళ్లుపోయించి చల్లార్పించెను. కొన్ని సామానులు కాలి నష్టమైపోయినవి. కొన్ని సామానులు నిలిచినవి. వెండి బంగారు పాత్ర సామానులు మొదలయినవిన్ని, యింకా పట్టములో వుండే ముతసద్దీల ఇండ్లలోని సామానుల సమేతు సరాబుల దగ్గిర దాఖలుచేసి పహారాలోవుంచి బందోబస్తుచేసిరి.

౬౨. అక్కడినుంచి కనుమదిగి కొడియాల, బసవరాజుదుర్గం, నగరం రాజ్యం, బాలాఘాటు, తలఘాటు మొదలయిన రాజ్యములు బందోబస్తు చేసి, కోటలో తాణా నిశ్చయించే నిమిత్తం ౨౦ వేల పాదాలను కొల్వు వుంచి తాణా నిశ్చయించి రాణీగారిని తెచ్చే నిమిత్తం సైన్యాన్ని పంపించి కాలుయిచ్చి కొండమీదనుంచి దించి నగరానికి తీసుకొని వచ్చిరి.

౬౩. పూర్వం గయబురాజా అనే ఆయన నగరంలో వుంటూ వుండెను. నగరంలో తాణా వుంచక మునుపు బహాదరుగారి సైన్యములో వచ్చి వుండెను, నగరంలో తాణా వుంచిన వెనక సదరు గయబురాజునున్ను, రాణినిన్ని, ఆ చిన్న వాడినిన్ని ముగ్గురిని ఖైదుచేసి బద్దిగిరి కొండమీద వుంచిరి. వారి తరఫు సవార్లు, ఫతాన్లు, సేనాధిపతులు, ముతసద్దీలు గొప్పవాండ్లు ఎవరెవరు వుండిరో వాండ్లందరికిన్ని నగలు మొదలయిన బహుమతులు చేసి గొప్ప జీతములు ఏర్పరిచి విశేష మర్యాదతో వుంచి నగరం రాజ్యం దివాన్ గిరి సుబేదారు వెంకటప్పకున్ను

శ్రీరంగపట్టపు రాజ్యం దివాన్ గిరి సుబేదారు దిండిగల్లు వెంకటరావుకున్ను నిష్కర్ష చేసి వుంచిరి.

౬౮. బంగారు వెండి శానా జమ అయినందున స్వభానునామ సంవత్సర ముకు సరిఅయిన 1763 ఇంగ్లీషు సంవత్సరములో హైదరు వరహాలున్ను, రూకలున్ను, రూపాయలున్ను నగరములో వెట్టువేయించి[1] యేర్పాటుచేసిరి. కొడియాలు, హొన్నావరంలో ఓడలు, పడవలు చెయ్యడముకు ఆజ్ఞయిచ్చి తయ్యారు అయిన వెనుక క్రయానకు తీసుకొని వర్తకపు పనికిన్ని యుద్ధము పనికిన్ని నిశ్చయించిరి.

౬౯. నగరం తీసుకొన్న నాలుగు నెలలకు తర్వాత వర్షాకాలం అరంభ మాయెను. బహదరుగారి శరీరం అశక్తమైనందున, రాజుగారి ముతసద్దీలు మొదలైన మాతుబరులున్ను సేనాధిపతులున్ను ఫితూరీచేసిన వర్తమానం నిజంగా తెలుసుకొని, చుట్టుపట్టునవుండే 300 మందిమీద నేరం రుజువు అయినందున, వారిని నగరం పట్టపుదోవలో తూకున వేయించెను.

౭౦. అటు తర్వాత కొంత సైన్యాన్ని హైబతుజంగు సైజుల్లాఖానుడిని వెంబడి యిచ్చి సిద్దాదేశానికి పంపించిరి. ఆ సైన్యం కరూజు దగ్గిరికి వచ్చి చేరగానే, అక్కడి రాజు తన సామానులతో కూడా వెళ్లి తన గ్రామం సరిహద్దు కాలుగడి అనే గ్రామంలో ప్రవేశించెను. సైజుల్లాఖానుడు తాణావేసి సామానులు మొదలైనవి సర్కారులో దాఖల్ చేసుకొనెను.

౭౧. బహదరు నగరం దేశం బందోబస్తు చేసి తన సైన్యంతో కూడా సానూరుమీదికి యుద్ధానికి పోయి దిగెను. సానూరు హకీంఖానుడు అతణ్ని సంధించే నిమిత్తం తన సైన్యాన్ని తీసుకొనివచ్చెను. యుద్ధమయ్యే సమయములో సానూరు నవాబు హైదరు యెదట నిలువలేక తిరిగి సానూరికి ప్రవేశించి బహదరు తోటి సంధి చేసుకొనేందుకు ప్రయత్నంచేసి, మూడు లక్షల రూపాయలు బహదరుగారికి యిచ్చేలాగు నిష్కర్ష చేసుకుని ఆ పైకం బహదరుగారికి ముట్ట చేసెను. అక్కడినుంచి సైన్యము హైబతుజంగుతో కూడా కృష్ణానది పర్యంతం మరాటీల రాజ్యం దోచుకుంటూ, ధారువాడ కోటలో మరాటీల తాణా వుండగా అదిన్ని నౌలుగొంము, నర్‌గొందు, బంకాపురం, సిరహట్టి మొదలైన అన్ని తాలుకాలలోనున్ను తాణా వుంచి బందోబస్తు చేసెను.

---

1. ముద్రవేయించి

౬౮. ఈ వర్తమానం పేషువే మాధవరావు విని, ౬౦ వేల గుర్రాలున్ను ఫిరంగులు మొదలైన వాటితో కూడా కృష్ణానదిదాటి దక్షిణపుతట్టు యుద్ధానికి రావడముకు ప్రయత్నం చేసెను. ఈ వర్తమానం బహాదరు విని సౌనూరుకు ఆవలి దిక్కు మీరు అలీ రజాఖానుడి సైన్యమున్ను తన సైన్యమున్ను ౨౦ వేల సర్దార్లు ౨౦ వేల బారు 30 వేల కాల్బలం ఫిరంగులతో కూడా మరాటీ వారికి యెదురుపడి కెల్లెహల్లి దగ్గర వచ్చి దిగి వుండగా,

౬౯. పేషువా వాండ్లు అనగా మరాటీలు, గుర్రపుదళంతో కూడా ధారువాడా ప్రవేశించి అక్కడ కోటకు ముట్టడివేసి మూడు నెలలు గడిచిన తర్వాత సంధి చేసి ఆ కోట తీసుకొనిరి. ఉభయుల సైనికులున్ను ప్రతి దినమున్ను యుద్ధం చేస్తూ వుండిరి. ఇట్లా వుండగా ఒక దినం మరాటీలు సమగ్ర సైన్యంతో వచ్చి యుద్ధసన్నద్ధులై బహాదరు యెదట నిలచిరి. ఆ దినం సాయంత్రం వరకున్ను ఉభయ సైనికులకు బలమైన యుద్ధం జరిగినందున విస్తారం జనులు, గుర్రములు మొదలైన అనేక వేల ప్రాణములు హతమాయెను. సాయంత్రం కాగానే యుద్ధం నిలుపుదల చేసిరి.

౭౦. తర్వాత బహాదరుగారు యుక్తిచేసినది యేమంటే,— మరాటీల సైన్యం విస్తారంగా వున్నది; గనుక తాను బైలులో వుండడం యుక్తం కాదని చట్లల్లో వుండే, ఆనేవట్టి అనే గ్రామములోకి పోయి దిగెను. ఇంతలో వర్షాకాలం ఆరంభమయినందున, మరాటీలు గుడిసెలువేసుకొని వుండినప్పటికిన్ని, ప్రతి దినమున్ను యుద్ధం జరుగుతూనే వుండెను.

౭౧. వర్షాకాలం గడచిన తర్వాత మరాటీల సైన్యం సమేతు బహాదరు గారి లష్కరుకు సమీపములో వచ్చి దిగిరి; గనుక ఆనెవట్టి అనే గ్రామం దగ్గిర ఉభయులతట్టు సైన్యమున్ను యుద్ధసన్నద్ధులై నిలిచిరి. మరాటీలు ధైర్యంచేసి సైన్యంమీద గుర్రాలువిడిచిరి. ఆ సమయములో ఆరు వేల బారు ౨ వేల సవార్లపర్యంతం ఛిన్నాభిన్నమైరి. దివాన్ వెంకట్రావు మొదలైన గొప్ప సర్దార్లు ౧౦-౨౦ మంది యుద్ధమందు గతించిపోయిరి. మరి కొందరు మరాటీల హస్తగతులైరి. తారణ సంవత్సర మార్గశిర మాసమునకు సరిఅయిన ౧౭౬౮ ఇంగ్లీషు సంవత్సరములో బహాదరుగారు యోచనచేసి నగరానికి సైన్యం సమేతు వచ్చి దిగిరి. ఈమధ్య పేషవా మాధవరావుగారి పినతండ్రి రఘునాథరావు ౨౦ వేల సవార్లతో తన దేశమునుంచి బయలుదేరి యిక్కడికి వచ్చి ప్రవేశించిరి.

౭౨. అందుమీద బహాదరు సంధి నిమిత్తమై ఒక గొప్ప మనిషిని వాండ్లతావుకు పంపించి అతనిద్వారా 3౨ లక్షల రూపాయలు పేషుకషు నిర్ధారణ

చేసెను. సదరు పైకం వారికి ముట్టచేసిన తర్వాత వాండ్లు సైన్యంతో కూడా తమ రాజ్యమునకు వెళ్లిపోయిరి.

23. బహాదరు పాళెగాండ్లు కందరికి తము తము ఇండ్లకు పోవడముకు సెలవిచ్చి తాను నగరం ప్రవేశించెను. మీరు అలీ రాజా ఖానుణ్ని అతని తాలూకాకు పంపించెను. అతను వెళ్లి నందగడమీద వున్న రాజుకు నమ్మికే యిచ్చి కిదికి దించి అతణ్ని తీసుకొనిపోయి బెంగుళూరుపేటలో ఖైదుచేసెను. కొన్ని దినములు ఆయనను అక్కడ వుంచి, తర్వాత కోయముత్తూరికి పంపించి, అక్కడ స్వభాను సంవత్సరముకు సరిఅయిన 1763 ఇంగ్లీషు సంవత్సరములో ఖైదు చేసి వుంచెను.

24. తర్వాత నగరం తాలూకాలో బహాదరుగారు వర్షాకాలం నాలుగు నెలలు గుడిసెలు వేసుకొని వుండిరి. ఆ సమయంలో చందాసాహెబుయొక్క కొమారుడైన నవాబు రాజా అలీఖానుడు పులిచేరినుంచి ఫరారిఅయి బందరులో వాడమీదయెక్కి బహదరు తావుకు వచ్చి చేరెను. అతనికి మిక్కిలి ధైర్యం చెప్పి లక్ష రూపాయల జాగీరు ఇచ్చి వుంచుకొన్న తర్వాత,

25. సమగ్ర సైన్యమును బందోబస్తుచేసి బారు మొదలైన వాటిని వుండ చూచుకొని అందులో మొదటితరం రెండోతరం ఏర్పాటుచేసి అందరికి బనాతు కుడతాలున్ను నీలిపాగాలున్ను ఇప్పించి ఆలష్కరులో వున్న ఆ రెండు వేల రాజపూతులకు జజాయీలు అనే చిన్న ఫిరంగులున్ను సుతర్నాలు అనే ఫిరంగు లున్ను ఇప్పించెను. పూర్వం తన యిలాకాలో ఎక్కడనంటే అక్కడ తాషామార్చా అనే ఒక విధమైన వాయిద్యం అరబస్తానుల సంమంధముండెను. అది నిలుపుదల చేసి తంబూర్ అనే మరి ఒక విధమైన వాయిద్యం నిష్కర్షచేసి, ఇంగ్లీషువారి కాయిదాప్రకారం బారు తయ్యారుచేసి, సవార్లను సిద్ధంచేసి, పాళెగార్లు మొదలైన వారు ఇవ్వవలసిన పేషుకషు వసూలుచేసే నిమిత్తం కొంత సైన్యాన్ని హైబతు జంగుతో కూడా బైటిరాజ్యానికి పంపించెను. మరిన్ని లాలామియ్యా అల్లుడికిన్ని కొంత సైన్యం ఇచ్చి బసవాపట్టం తైనాతికి పంపించెను.

26. తాను 10 వేల బారు, కర్ణాటకపు ప్యాదాలు 10 వేలు, సవార్లు 3 వేలు ఈ సైన్యాన్ని తీసుకొని కనుమకిందవుండే కొడియాలు దేశంచేరి, అక్కడ నుంచి మల్లెవారు దేశానికిపోయి, మేలేశ్వరం దోవను మణామూరికిచేరి అక్కడ ఆలీరాజుగారి దర్శనంచేసుకొని, ఆయన తాల్లూకాలోవున్న మాపిళ్లెజనాన్ని విశే షించి తీసుకొని సముద్రమొడ్డునవే త్యాళలుకోట, అగడి, కడతనాడు మొదలైన సమస్థానములోకి వచ్చి అక్కడ వుండే

22. నాయిమార్ రాజాగారి 30-40 వేల సైన్యంతో యుద్ధము చేసెను. అయితే ఆ జనం ఈ మొగలాయివారి సైన్యాన్ని ఎన్నడుచూచి వుండ లేదు; గనుక వీండ్లయొక్క భయంకరమైన రూపం చూచి, వాండ్లు వీరి ఎదుట నిలువలేక చెట్లలో గుట్టలలోకి పారిపోయి, ఆ చెట్లు గుట్టలు ఆసరానడాగి వుండిరి. వారిలో కొందరు యుద్ధములో చచ్చిరి; వీరుపైన వ్రాయబడ్డ గ్రామములు తీసుకుని అక్కడకక్కడ కోటలు గట్టించి తన రాణావుంచి, కల్లికోట దగ్గిరికి వ్యయ సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమికి సరియైన 1744 ఇంగ్లీషు సంవత్సరములో పోయి దిగిరి.

23. కల్లికోట రాజు మాన విక్రమ అనే ఆయన బహాదరుగారితో ప్రశ్నోత్తరములు జరిగించి సంధి చేసుకొనిరి. మీ కార్యంనెరవేరి నట్లులయితే దర్శనం నిమిత్తం వస్తూ వున్నానని చెప్పి పంపించి, వారిగుండా కౌలు కరారు తెప్పించుకుని రెండు వేల నాయిమార్ జనంతోకూడా రాజాగారు వచ్చి దర్శనం చేసుకునిరి. రాజాగారికి ముత్యాలహారం కడియాలున్నూ వారి ముతసద్దీల కందరికి కడియాలు పోగులు మొదలైనవి ఇచ్చి రాజుకు చాలా ధైర్యం చెప్పి, కల్లికోటకు ప్రవేశిస్తూనే మీసమస్థానం మీయందు వుంచుతాననిన్ని, సర్కారు సైన్యముకు తగిలిన ఖర్చు ఫయిస్సులా చేయవలసినదని చెప్పినందున, నాలుగు లక్షల చాణారి కాసులు పేషుకషు ఇస్తాను అనిన్ని, ప్రస్తుతం ఒకలక్ష చాణారికాసులు సర్కారుకు ముట్టచేస్తాను అనిన్ని, తమయొక్క సేవకావృత్తిలో హాజరు వుంటానని అన్నందున,

24. రాజాగారిని వెంబడి తీసుకుని కల్లికోటకు ప్రవేశించెను. వారిని ఒక పెద్ద దేవస్థానములో దించి, తాను ఒక చిన్న చార్‌దీవార్ అనగా నాలుగు తట్లా గోడబెట్టిన స్థలం వుండగా అక్కడ దిగెను. 15 దినములు గడచిన తర్వాత రూకలను గురించి ఏమి చెప్పుతావని అడిగితే, నా దగ్గిర వున్న అందరు ముతసద్దీలను కూర్చుకొని రూకలకుమార్గం చేస్తానని చెప్పెను. రూకలు అనుకూలం కాలేదు; గనుక అందుమీద రాజాగారిని పహారులో వుంచి ముతసద్దీలను రూకల నిమిత్తం గట్టి తగాదా చేసి నందున,

25. ఈ వర్తమానం రాజాగారు విని తనకు మానం నిలువదని తెలుసుకొని తాను దిగి వుండే ఇంటి వాకిలి మూసివేసి అగ్నిహోత్రం అంటించినందున తగులుకుని చచ్చెను. ఈ వర్తమానం బహాదరు విని అనేక జనాన్ని పంపించి ఆయనను ఏలాగైనా చావకుండా బందోబస్తు చేయవలసినదని అనేక విధముల ప్రయత్నం చేసినప్పటికిన్ని అతని ప్రయత్నం నెరవేరకపోయెను. అటు తర్వాత ఆయన వెంబడి వున్న ముతసద్దీలను పహారాలోవేసి వారి తట్టునుంచి కొన్ని రూకలు వసూలుచేసే నిమిత్తం గట్టిగా తగాదా చేసినందున వారు పైకం ఇచ్చిరి. తాను

దిగిన నాలుగు తట్టాచుట్టు గోడపెట్టిన స్థలంలో కోట కట్టించి, అందుమీద బురుజులు కట్టించి, ఆ బురుజులమీద ఫిరంగులు ఎక్కించి, నెల దినములు అక్కడనే వుండి ప్రతిస్థలములో తాణా నిష్కర్షచేసి కల్లికోటకు ఒక సరదారుణ్ని పౌజుదారి నిమిత్తం ఏర్పాటుచేసి, రాజ్యం విచారణ నిమిత్తం మురహరి పాశె గౌడప్పను నిర్ణయించి బందోబస్తు చేసెను.

౮౧. ఇంతలో వర్షాకాలం ఆరంభమాయెను; గనుక అక్కడినుంచి లేచి పూమణి దోవతోటి సైన్య సహితంగా వెళ్లిరి. వర్షం మిక్కుటముగా కురిసినందున, విస్తారం సైన్యం హతమాయెను. అక్కడినుంచి మజిలీలమీద పాలఘాటుకు వచ్చిచేరి, ఆమీలు యటకాచి నాయిమార్ అనే ఆయన బహాదరుగారికి కొంత సరంజాం తక్కువ అయినందున నజరు మొదలైనవి తెచ్చెను. ఆయనమీద మిక్కిలి సంతోషమై ఆయనగుండా పేషుకషు లక్ష రూపాయలు నిర్ణయించుకుని సమస్థానం ఆయనయందు వుంచెను. కొచ్చిపాళెమును గురించి ప్రశ్నోత్తరములు జరిపి, రం వేల వరహాలు సంవత్సరముకు ఇచ్చేటట్లు నిష్కర్షచేసుకొని, సాహుకార్లమీద పరిభార్లాచేసి కోయముత్తూరు ప్రవేశించెను.

౮౨. యావత్తు సైన్యమును తాలూకా ప్రతితాలూకాకు కొంచెం కొంచెం పంపించి కోయముతూరిలో గుడిసెలువేయించి వుండగా, ౭-౩ నెలలు అయిన తర్వాత యావద్రాజ్యపు నాయిమార్లున్ను వారి రాజున్ను కూడా ౨౦-౩౦ వేల జనం కలుసుకుని, హైదరు తాణానుకొట్టివేసి తమ తాణాను నిర్ణయించి రాజ్యందోచుకునేటందుకు ఆరంభించిరి. వర్షం విశేషించి కురిసినందున ఎక్కడ చూస్తే అక్కడ కాలువలు యేర్లు కలిగియుండెను. ఇందువల్ల ఒకరి సహాయం ఒకరికి కలుగడముకు వల్లపడకపోయినది.

౮౩. ఈ వర్తమానం బహాదరుగారు విని గుర్రాలకు కళ్లెములు మొదలైన సామానులు వెయ్యకుండానే యకాయకీన గుర్రపుదళములను బారును ఈ సైనికులకు ఎనిమిది దినములకు చాలేటంత భోజనపదార్థములును తీసుకుని మజిలీల మీదుగా ప్రయాణమై ఏస్థళమందు నాయిమార్లు దోచుకుంటున్నారో ఆ స్థలానికి ప్రవేశించి అక్కడ వున్న వేలపర్యంతం నాయిమారువాండ్లనుకొట్టి దొరికిన కొందరిని తూకున తీయించి, ౧౦-౧౫ వేలమందిని కూడా తీసుకుని వచ్చి శ్రీరంగపట్టణపు దేశములోని ప్రతి తాలూకాలోనున్ను ఖైదుచేసిరి. మొదట యుద్ధము యొక్క భయంచేత కొందరు పారిపోయిరి. మరికొందరు దీనులై ఎదుట నిలిచిరి.

౮౪. ఈప్రకారం యావత్తు రాజ్యం బందోబస్తుచేసి, ప్రతిస్థళములోనున్ను అల్లరి జరుగకుండా విస్తారం జనులను తాణావుంచి, పాలఘాటుచేరికి కోటకట్టించి

అక్కడినుంచి కోయముత్తూరికి సవారితో ప్రవేశించి యుద్ధములో మెహన్మతుచేసిన వారికి కడియాలు తోడాలు యినాములున్ను యిజాఫా జీతములున్ను నిష్కర్షచేసి, అనేకమంది జనులకు ఆ ప్రకారం ఇప్పించెను. మహమ్మదల్లీఖానుడియొక్క పెద్ద అన్న మహఫూజు ఖా అనే ఆయన నిజామల్లీ ఖా బహాదరుగారి తట్టునుంచి హైదరుగారికి మాహి మరాతబ్ అనే బిరుదులున్ను పరవానా అనే వుత్తరవున్ను తెచ్చి ఇచ్చెను. బహాదరుగారు మిక్కిలి సంతోషించి మహఫూజుఖానుణ్ని తన దగ్గిర వుంచుకొని లక్ష రూపాయలు జాగీరు ఇచ్చెను.

౮౫. నగరం దేశంనుంచి సైన్యం తెప్పించే నిమిత్తం రంగారావుతో కలిసి ౧౦ లక్షల రూపాయలు ఇచ్చి సైన్యం కూర్చే నిమిత్తం నాగపూరు జగదేవు గడ అనే దేశాలకు పంపించిరి.

౮౬. ఆయనగారు భోసలా దివాన్ జీవాజీ కేశవరాజు బహాదరుగారియొక్క మాతుబర్ సద్దారుడికి, నాలుగువేల గుర్రపుసవార్లు కావలసినదని వ్రాసిన వుత్తరం మసవిదా ఆయనకు ఇచ్చినందున, అదేప్రకారం ఫౌంజును కోయమత్తూరికి వ్యయ నామ సంవత్సరం భాద్రపదమాసముకు సరియైన ౧౭౬౬ ఇంగ్లీషు సంవత్సరములో ప్రవేశించిరి. వారియొక్క దర్శనం బహాదరుగారు చేసుకొని, వారియొక్క అందరు దొరలకు ఏనుగలున్ను ఆభరణములున్ను బహుమతిచేసి, వారి సంఖ్యను గుణించుకొని వారికి గొప్ప జీతాలు నిర్ణయించి, కొంత సైన్యాన్ని కల్లికోట దేశముకు తైనాతీచేసి, తతిమ్మా సైన్యమున్ను తన సైన్యమున్ను గోహట్టీఘాటు నుంచి శ్రీరంగపట్టానికి విజయ సంవత్సర మాఘమాసంలో ప్రవేశించెను.

౮౭. శ్రీరంగపట్టపురాజు కృష్ణరాజవడయరు ౫-౬ నెలల కిందట చని పోయినందున, అతనియొక్క కొమారుణ్ని నంజరాజుగారు తఖ్తుమీద కూర్చుండ బెట్టి, అతని దర్శనంచేసుకుని కానుకలు మొదలైనవిచ్చి సైన్యానికి ప్రవేశించెను.

౮౮. సిరాదేశంలో మీరు అలీరజాఖానుడు నాలుగువేల గుర్రాలు, ఆరువేల బారు, జవానులు మొదలైన వారితోటి దిగివుండగా పేషువే మాధవరావు గారు యకాయకీన మజిలీలమీదుగా ౭౦-౮౦ వేల సవార్లతోటి సిరాదేశానికి వచ్చి వ్యయ సంవత్సర మాఘమాసముకు సరియైన ౧౭౬౬ ఇంగ్లీషు సంవత్సరములో మీరు అలీరజాఖానుడితో యుద్ధం చేసినందున, కొలమీద సదరు మీరు అలీరజాఖానుడు పేషువే మాధవరావు దగ్గిర కొలువు వుండి అతని సైన్యములోనే వచ్చి దిగెను.

౯౯. ఈ వర్తమానం బహాదరుగారు విని తన దరోబస్తు సైన్యం సవార్లు మొదలైన వారిని అతణ్ని దోచుకునే నిమిత్తం వెనుకముందు తగిలే లాగున పంపించెను. తానును, ఫిరంగులు మొదలైన సామానులు తీసుకుని శ్రీరంగపట్టం కోటలో బందోబస్తుగా వుండెను. మహారాష్ట్రులు మీరు అలీ రజా ఖానుణ్ని తమ కొలువుడు గాణ్ణిగాచేసి మద్దిగిరి, చన్నరాయదుర్గం, గుర్రంకొండ మొదలైన రాజ్యములను, మురహరిరావుగారి రాజ్యమును అతని స్వాధీనంచేసిరి. ఇందులో గుర్రంకొండ రాజ్యం మాత్రం ఆ మీరు ఆలీ రజాఖానుడికి జాగీరు నిర్ణయించి శ్రీరంగపట్టం రాజ్యం సరిహద్దు కొలారు, హసుకోట, పెద్దబల్లాపురం మొదలైనవి తాణావేసిరి.

౯౦. బహాదరుగారు ఆలోచనచేసి మీరు అలీ రజాఖానుడి స్వాధీనములో ఈ దేశములు అన్ని వుండి వున్నవి గనుక, ఈ సమయములో సలహాచేయడం యుక్తమని అప్పాజీరాం వక్కీలు మారీషత్తున ౩౭ లక్షల రూపాయలు నిష్కర్ష చేసుకొనిరి. పేషువా వారి తట్టున వున్న సాహుకార్లకు వొప్పుకున్నందున కొలారుమాత్రం బహాదరుగారికి యిచ్చి సిరా, మద్దగిరి, బల్లాపుర, హసుకోట మొదలైన వానిలో తాణావుంచి తమ రాజ్యానికి వెళ్లిపోయిరి.

ప్రథమాశ్వాసము ముగిసెను

హైదరు చరిత్ర

రెండవ ఆశ్వాసము

★

౧. తర్వాత సైన్యం సమేతు నిజాంముల్కు బహాదరు శ్రీరంగపట్టం రాజ్యంలో చేరిన మద్దూరు చెన్నపట్టానికి వచ్చి ప్రవేశించిరి. ఇంతలో నంజ రాజు సర్వాధికారి మైసూరిలో వుండెను. ఆయన మొగలాయీ వాకి మరాటీల తరఫునుంచి సంధి జరిగించినట్లు బహాదరుగారు విని శ్రీరంగపట్టముంచి మైసూరికిజ పోయి రాజుతో చెప్పినది. ఏమంటే,- మీరు ఇక్కడ వుండడం యుక్తంకాదనిన్ని మీ సమస్థానం శ్రీరంగపట్టంలో చేరినది గనుక ఆ కోటలో వచ్చి మీరు వుంటే యుక్తంగా వుంటుంనదనిన్ని చెప్పినందున,

౨. ఆ రాజుగారు ప్రశ్నచేసినది ఏమంటే మీరు చెప్పిన ప్రకారం వస్తున్నాను. అయితే మా సైన్యం మొదలైనవి మాతోకూడా వుండవలసినది. మీయిష్టం చొప్పున నడప వలసినదని అన్నందున, ఖాకీపా ఫకీరున్ను, హైబతు జంగు సహోదరుడైన గాలిబు మహమ్మదు ఖానుడున్ను, తప్పా కాకితములు వట్టి కాకితములు మొదలైనవి వగగుడ్డను మూటకట్టి ఇంములో ఖురాను అనే పుస్తకం వున్నదని ప్రమాణంచేసిన తర్వాత రాజుగారు నిజమనియెంచి శ్రీరంగపట్టం ప్రవేశించిరి.

3. మూడో దినం ఆయనతోకూడా వుండే యావత్తు సైన్యమునున్ను పహరాలోవేసి వేరేవేరే వుంచి, వారియొక్క ముతసద్దీలు మొదలైన వారిమీద పహరావుంచి, రాజాగారి నగరుమీద కఠినమైన పహరాపెట్టి వారి ముతసద్దీల తరఫునుంచి పేషుకషు నిష్కర్షచేసుకొని పైకం వసూలుచేసుకునిరి. దళ్వాయిగారి యొక్క ఘురానావాండ్లు అని తెలిస్తే అటువంటి వారిని తాల్లూకుదార్లలో చేర్చి వెయ్యివరహాల చొప్పున ఖర్చుకు ఇచ్చేటట్లు నిష్కర్ష చేసి,

౪. ఆప్రకారం ఇస్తూ వచ్చిరి. అటు తర్వాత నిజామద్దౌలాగారు మద్దూరు చెన్నపట్టముకు వచ్చి ప్రవేశించిరి. వారి తరఫునుంచి వారియొక్క మంత్రి రుకున ద్దౌలా బహాదరు, ముసవరుఖా అనే కర్నూలుదొర, రాజేంద్రు మొదలైన కొందరు సరదార్లతోకూడా శ్రీరంగపట్టానికి వచ్చి ప్రవేశించినందున, బహాదరుగారు వారి

దర్శనంచేసుకుని వాడికి విస్తారం భోజనపదార్థములున్ను ఆభరణములున్ను బట్టలు మొదలైనవిచ్చెను. మరిన్ని నిజామల్లీ ఖా బహాదరుగారి దర్శనం నిమిత్తం టీపూ సుల్తానున్ను, హైబతుజంగునున్ను, రజా అల్లీ ఖానుణ్ణిన్ని, మహఫూజు ఖానుమ మొదలైన సరదార్లతోటి కూడా ఆరు లక్షల రూపాయలు నజరు యిచ్చి సైన్యం సమేతు చెన్నపట్టాణికి పంపించేలాగున సదరు నిజామద్దౌలా బహాదరుగారి మంత్రి తోటి కరారుచేసెను. టీపూసూల్తానుగారు తీసుకొనివచ్చిన ఏనుగలు, గుర్రాలు, ఆభరణములు మొదలైన నజర్లు నిజామల్లీఖా బహాదరుగారికి ముట్టచేసి వారి దర్శనం చేసుకొన్న తర్వాత, సర్వజిత్తు సంవత్సర ఆషాఢమాసములో టీపూ సూల్తానుగారికి నవాబు పతేహైదరు అల్లీఖా బహాదరు అనే పౌరుష నామధేయమున్ను, వస్త్రములు, ఆభరణములు మొదలైనవిన్ని ఇచ్చెను.

౫. నిజామల్లీఖానుడు బహాదరుగారితో చెప్పినది ఏమంటే,- ఇంగ్లీషు వారి సైన్యం కావేరిపట్టములో వచ్చి తాణావేసి శ్రీరంగపట్టంలో దిగి వున్నది; గనుక నీవు మాతోకూడా కలుసుకున్న పక్షమందు వారి సైన్యమును నాశనంచేసి నీకు ఆరికాటు సుబా యిస్తున్నానని చెప్పినంపున బహాదరుగారు సదరు వాగ్దత్తముకు సమ్మతించెను.

౬. టీపూ సుల్తానుగారు శ్రీరంగపట్టానికి తిరిగి ప్రవేశించిన తర్వాత, బహాదరుగారు తన యావత్తు సైన్యమును నిజామద్దౌలాతోకూడా ప్రయాణంచేసి, శ్రీరంగపట్టంనుంచి బెంగుళూరికివచ్చి, అక్కడినుంచి కావేరిపట్టానికి ప్రవేశించిరి. కావేరిపట్టములో ఇంగ్లీషువారి తాణావుండగా నాలుగు అయిదు దినముల పర్యంతం ఫిరంగులుకట్టి అనేక విధముల తొందరచేసి, కోటలో వుండే జనుల తావునవున్న గుర్రాలు తుపాకులు మొదలైన సామానులు యావత్తుదోచుకుని ఇంగ్లీషువారి జనులను వెళ్లకొట్టి కోటలో తమ తాణా కాయంచేసిరి.

౭. ఇంగ్లీషువారియొక్క సరదారుమ తన సైన్యంతోకూడా కావేరిపట్టానికి నాలుగు కోసులదూరములో దిగి వుండెను; గనుక ఆ ఇంగ్లీషు వారి సైన్యమును బహాదరుగారి సవార్లు నాలుగు దిక్కులనుంచి కొట్టడముకు ఆరంభించిన తర్వాత ఇంగ్లీషువారు ఆలోచించినది ఏమంటే,-బహాదరు మొదలైన వారి సైన్యం విస్తారంగా వున్నదని తిరుణామలిదోవను ప్రయాణమై వెళ్లిరి. బహాదరుగారు తన సైన్యంతోకూడా నిజామల్లీఖానుడి మంత్రి రుకునద్దౌలాగారిన్ని, ఎం వేల గుర్రాలనున్ను వెంబడి తీసుకుని ఇంగ్లీషువారిని వెంబడించి తగిలినందున, వారి ఫౌంజు చంగమావన దిక్కుకుచేరిన రెండో రోజుననే కఠిన యుద్ధమాయెను; గనుక

బహాదరు తరఫు జనం విస్తారం యుద్ధములో నశించిరి. అంతట ఇంగ్లీషువారి సైన్యం మజిలీలమీదుగా తిరుణామలి దేశంకు ఆవల వెళ్లిరి.

౯ బహాదరుగారు సదరు తిరుణామలిదేశం ఆవలి దిక్కుకుపోయి మోర్చాపెట్టి ఎనిమిది ఘనముల పర్యంతం కోటలోవున్న జనులతో యుద్ధంచేస్తూ వుండగా ఇంగ్లీషువారి సైన్యం కోటలోవున్న వారికి సహాయంగా వచ్చినందున బహాదరుగారు తన మోర్చా తీసివేసి వెనుకకు మూడు కోసులమీద వచ్చినగెను. తర్వాత పోళాచిం చడేపా దగ్గిర ఇంగ్లీషువారి ఫౌంజు దిగినందున, బహాదరుగారి యొక్క, నిజామల్లీ ఖానుడియొక్క సైన్యములు అక్కడికి కోసెడుదూరంలో వారిని సంధించే నిమిత్తం వచ్చి దిగెను.

౯. అక్కడిను చి టీపూ సుల్తాను వెంబడి వదివేల సవార్లను సైనాతీ చేసి, ఆరికాటు మొదలుకొని మద్రాసు చన్నపట్టం పర్యంతం వుండే రాజ్యం దోచుకునే నిమిత్తం పంపించెను. నాలుగు ఐదురోజుల తర్వాత ఇంగ్లీషువారి సైన్యంతో బలమైన యుద్ధమైనందున ఉభయపక్షములలో విస్తారం జనులు హతులయిరి కడాపట ఇంగ్లీషువారి ఎదట నిలువలేక ఉభయుల సైన్యమున్ను తిరిగి శ్రీరంగపట్టం ఘాటుతో కోయముత్తూరికి వచ్చి దిగిరి. యుద్ధమైన రోజున నిజామల్లీఖానుడి దగ్గిర వున్న యావత్తు ఫిరంగులు ఇంగ్లీషువారి చేతికి చిక్కెను. బహాదరుగారు అక్కడినుంచి మూడుకోసులదూరం వెళ్లి తిరుణామలి మీదుగా కోయముత్తూరికి వచ్చి నెల దినముల పర్యంతం అక్కడనే నిలిచిరి.

౧౦. నిజామల్లీఖానుడి దర్శనం పూర్వమందు బహాదరుగారికి అయివుండ లేదు; గనుక బహాదరుగారు నిజామల్లీఖానుడి విడిదికిపోయి దర్శనంచేసెను నిజామల్లీఖానుడు ఏనుగ, గుర్రములు, ఆభరణములు మొదలైనవి ఇప్పించెను ఆ-వ దినం నిజామల్లీఖానున్ని బహాదరుగారు తన డేరాకు పిలుచుకొని వచ్చి ఆతి కృపాయలతో అరుగువేసి అందుమీద ఆయనను కూర్చుండబెట్టి ఏనుగ, గుర్రాలు, ఆభరణములు మొదలైనవి నజరు ఇచ్చి ఇంటికి పంపించెను.

౧౧. అక్కడినుంచి అమ్ముండుగడ దోవను లష్కరు సాగిపోయ్యేటట్లు నిష్కర్ష చేసి, నిజామల్లీఖానుగారినిన్ని, కొంత భైరుజనాన్ని వెనకదిక్కు కావేరీ పట్టం దగ్గిర వుండవలసినదని నిష్కర్షచేసెను.

౧౨. దివానుగారు సైన్యాన్నికూడా తీసుకొని వానంబాడి పర్యంతం వెళ్ళి, అక్కడ ఇంగ్లీషువారి సైన్యం వక పటాలం వుండగా వారిని పట్టి భైదుచేసి,

వారి ఆయుధములు మొదలైనవి తీసుకున్న తర్వాత, ఖైదులో వుంచిన జనాన్ని విడిచిపెట్టెను. అమ్మూరుగడలో ఇంగ్లీషువారి థాణా బలంగావుండెను, గనుక ఆ థాణా తీసుకొనే నిమిత్తం అక్కడికి వెళ్ళి ౨-౪ దిక్కుల మొర్చాలుపెట్టిరి.

౧౩. టీపూ సుల్తానుగారు మద్రాసు చెన్నపట్టం పర్యంతంపోయి అక్కడి రాజ్యం యావత్తుదోచుకుని, దొరకిన సామానులను తీసుకుని మిక్కిలి శ్రమతో సైన్యానికి వచ్చి ప్రవేశించెను. తర్వాత ఆమూరిగడ కిల్లాలో వుండే సైన్యంతో యుద్ధంచేస్తూ వుండగా, ఇంగ్లీషువారి సైన్యం చన్నపట్టానికి పోయి అక్కడ మరికొంత సైన్యమును స్తోమంచేసుకొని, అమ్మూరుగడ రాజ్యముకు వచ్చిచేరిరి. ఈ వర్తమానం బహాదరుగారికి తెలియగానే మోర్చాలు తీసుకుని వానంబాడికి ప్రవేశించిరి. ఇంగ్లీషువారి సైన్యం అమ్మూరుగడకు వచ్చి అక్కడి నుంచి వానంబాడికిన్ని వచ్చిరి. ఆ రోజున వుభయుల సైన్యములు యుద్ధం చేసి నందున ఇరుపక్షములలోనున్ను కొంతమంది సైనికులు హతులయిరి.

౧౪. బహాదరు కావేరిపట్టానికి ప్రవేశించి, అక్కడ బహారు మొదలైన జనులను బాలాఘాటు కనుమమీదికి పంపించి నిజామల్లీఖానుడికిన్ని ఇంగ్లీషువారికిన్ని అంతరంగం సఖ్యత్వం వున్నట్లు వర్తమానం తెలిసినందున, ఇంగ్లీషువారు యుద్ధానికి వస్తే యుద్ధంచేస్తున్నాననిన్ని, సలహాకు వస్తే సలహాచేస్తున్నాననిన్ని, నిజామల్లీఖానుగారు వారి రాజ్యానికి ప్రయాణం చేయవలసినదనిన్ని హైబతు జంగుద్వారా నిజామల్లీఖానుడికి ప్రశ్నోత్తరములు జరిగించినందున, వారు, ఈ సంగతులు విన్న తక్షణం కడపదేశం మీదుగా ప్రయాణమై వారి దేశానికిపోయిరి.

౧౫. ఇంగ్లీషువారి సైన్యం కావేరిపట్నం దగ్గిరికి వచ్చి దిగెను. బహాదరు గారు యుద్ధంచేసేటందుకు నిశ్చయించి, అక్కడనే డేరాలు మొదలైనవి వేయించి సన్నద్ధులైయుండగా, ఇంగ్లీషువారి సేనాధిపతి కర్నలు వుడ్ను అనే ఆయన కొంత సైన్యంతోకూడా భోజనపదార్థములు తీసుకుని శ్రీరంగార్ పేటఘాటు దోవను వస్తూవున్నట్లు సమాచారం విని, సర్వజిత్తు సంవత్సర మార్గశిరమాసములో చౌడి సవార్లతో ప్రయాణమై ఇంగ్లీషువారి సైన్యంమీదపడి యుద్ధంచేసెను. ఇతని సామర్థ్యం ఏమిన్ని విశేషించి ప్రకటన కానందున, తగ్గేరికోట మీదినుంచి ధర్మపురికి వచ్చి ప్రవేశించెను.

౧౬. కావేరీ పట్నంలో వున్న ఇంగ్లీషువారి సైన్యం శ్రీరంగార్ పేట ఘాటున సహాయంగా వచ్చినందున, ఆ సైన్యంతోకలిసి తిరిగి శ్రీరంగార్ పేట ఘాటు మీదుగా దిగిపోయెను. తర్వాత బహాదరుగారు ధర్మపురి థాణాలో

ఘనులైన ఁబ్ నూర్ల కంబళికుడతాల వారిని వుంచి, అక్కడినుంచి హుడిదుర్గ ఘాటు మీదుగా బెంగుళూరుకి వచ్చి ప్రవేశించెను. ఇంతలో బొంబాయివారు సైన్యంతో వచ్చి కొడియాల బందరు తీసుకొనిరి. ఈ తట్టున్న దుర్మార్గములు జరుగుతున్నవని వర్తమానం తెలియగానే ముందరి దిక్కయైన కొడియాలుకు టీపూ సుల్తాను వెంబడి కొంతసైన్యం ఇచ్చి పంపించెను.

౧౭. ఇంగ్లీషువారి పౌజు మజిలీల మీదుగా తిరిగి పట్టణం రాజ్యమైన ధర్మపురికివచ్చి ముట్టెను. కోటమీద యుద్ధమై ఫిరంగుల దెబ్బలు అతిశయించి నందున, కడాపట సలహామీద ఆ కోట హస్తగతం చేసుకొనిరి. అక్కడ యుద్ధ మందు సర్దార్లు మొదలైనవారు మిక్కిలి తొందరపడి వుండిరి; గనుక అక్కడి నుంచి ప్రయాణమై బారామహలుకు వచ్చి, ఆ రాజ్యం తీసుకుని అక్కడినుంచి కృష్ణగిరికోటలో బందోబస్తుగల ఠాణావుండగా దాన్ని ముట్టడివేసిరి. కర్నల్ వూంటుగారి తుకిడి సైన్యం సేలం వగైరా కనమకింద రాజ్యంలో ఠాణా వుంచే లాగున ప్రయత్నంచేసిరి.

౧౮. రెండు దిక్కులనుంచి షహా తగిలినందున, బహాదరు ఆలోచించి తన పౌంజులో వున్న ముగ్గురు సర్దార్లను ఏర్పాటుచేసి, లాలామియ్యా అనే వాడికి మూడువేల గుర్రపుదళమును ఇచ్చి, కర్నల్ వూంటుగారిని సంధించేటందుకు కనమ కిందికి పంపించెను. కృష్ణగిరి పౌంజును ఎదిరించే నిమిత్తం ౫౬ వేల గుర్రాలను ముద్దు అల్లీఖానుడనే వాడికిన్ని, బెంగుళూరు బందోబస్తు నిమిత్తం హైబతు జంగు నున్ను నిష్కర్షచేసెను.

౧౯. కొంత సైన్యంతో కొడియాలు దేశానికి ప్రయాణమై వెళ్ళి, దేశ దేశాలనుంచి కొంత సైన్యాన్ని తెప్పించే నిమిత్తం లక్షరూపాయలు సర్దార్లకు పంచిపెట్టినందున, అసరదార్లు పంపించిన సైన్యం బెంగుళూరికి వచ్చేటట్లు నిష్కర్ష చేసెను. సైన్యమున్ను సర్దార్లున్ను జను అవుతూ వుండగానే, బహాదరు కొడియా లకు ప్రవేశించి, టీపూసుల్తాను వెంబడి వున్న సైన్యంతోనే కొడియాలు తీసుకొని, అక్కడిజనాన్ని పరాభవమును పొందించి ఆ కోట తీసుకొని, అక్కడ దొరికిన శత్రుజనాన్ని ఖైదుచేసి తన ఠాణా కాయంచేసెను. ఈ సంగతి జరిగేటందుకు మూడు నాలుగు నెలలు పట్టెను.

౨౦. ఇంతలో ఇంగ్లీషువారి సైన్యం కృష్ణగిరి మొదలుకుని కనమ కింది రాజ్యం దిండిగల్లు పర్యంతం ఠాణావేసి, యావత్తు సైన్యంతో మహమ్మదల్లీ ఖానుడున్ను, కర్నల్ స్మిత్ గారున్ను కొలారులోవచ్చి దిగినందున, హోసుకోట దగ్గరికి మురారిరావు మొదలైనవారు కుమ్మకువచ్చిరి.

౨౧. ఈ వర్తమానం విని కొడియాలునుంచి ప్రయాణమై మాగడికి వచ్చి, అక్కడినుంచి బెంగుళూరు ప్రవేశించి, అక్కడ యావత్తు సైన్యాన్ని స్తోమం చేసుకొనిరి. కల్లిక్కోటలో వున్న సైన్యంమీద అక్కడ వుండే నాయిమార్లు. దుర్మార్గం జరిగించినారని దరోబస్తుసేనను పిలుపించుకొన్న తర్వాత, కల్లిక్కోట మొదలైన రాజ్యములో నాయిమార్లు తాణా వేసుకొనిరి. బెంగుళూరిలో దరోబస్తు సేనలను వుండచూచుకొని, అక్కడ వున్న సైన్యం సమేతు ౧౮ వేల గుర్రాలు, ౨౦ వేల బారులు, ౧౨ వేల కర్నాటకపు ప్యాదాలు, ౪ వేల కామాటీజనం, ౫౦ ఫిరంగులు ఈ ప్రకారం వుండెను.

౨౨. యుద్ధపు సరంజాం సిద్ధంచేసుకుని హైబతుజంగు వెంబడి కొంత సైన్యమును ఇచ్చి దిండిగల్లు, మధుర, తిన్నెవల్లి ఆతట్టుపోయి రాజ్యం దోచుకుని జప్తిచెయ్యమని పంపించెను. ఆయనగారు బెంగుళూరినుంచి ప్రయాణమై రాత్రివేళ హోసుకోట దగ్గిర మురారిరాయని వాి సైన్యం దిగివుండగా, వారితో రాత్రిపూట యుద్ధంచేసి చాలామందిని కొట్టి గు్రలు మొదలైన సామానులు కొల్లపెట్టుకొనిరి. మురారిరావుకు గాయం దగిలినందున పారిపోయెను. అక్కడినుంచి తిరిగి బెంగుళూరికి ప్రవేశించిరి.

౨౩. నాలుగు ఐదు దినములు గడచిన తర్వాత బెంగుళూరు కిల్లేదారు ఇబ్రాహిం సాహెబుకున్ను, టీపూ సుల్తానుగారికిన్ని కొంత సైన్యం ఇచ్చి గొప్ప గొప్ప సామానులు అక్కడనే విడిచిపెట్టి సవార్లు, బారు మొదలైన సైన్యంతో పంపగా వారు మైసూరికిపోయి దిగిరి. ఇంగ్లీషువారు కాణాలు విస్తరించి పెట్టుతూ వున్నారని విని, అక్కడ విస్తారం ఫిరంగులు వుండగా, అక్కడికిపోయి యకాయకిన ఆ సైన్యాన్ని కొట్టి ఫిరంగులు తీసుకుని తిరిగి మాలూరు దగ్గిర వచ్చి దిగిరి. జనరల్ స్మిత్ దొరగారు కొలారు దేవనహల్లి మధ్యను దిగి వుండెను. అక్కడి చుట్టుపక్కల హైదరుగారి సవార్లు దిగివుండి, వారికి గడ్డి కట్టలు మొదలై నవి రానివ్వకుండా మిక్కిలి శ్రమముగాచేస్తూ వుండెను. కొలారులో మహమ్మదల్లీఖానుడు దిగివుండగా, అతని తావున సైన్యం కొంచెం వుండినందున కొలారుదగ్గిర వుండే బహాదరుగారి సైనికులు అతని సైన్యంమీద ఫిరంగులుకొట్ట మొదలుబెట్టిరి.

౨౪. ఆ సమయములో మహమ్మదల్లీఖానుడికి ఎటూతోచక చింతా క్రాంతుడై ఇంగ్లీషువారికిచెప్పి పంపించినందున, స్మిత్ దొరగారు సైన్య సహితంగా కొలారుకు ముట్టెను. తమ లష్కరుకువచ్చే పొయ్యేవాండ్లను మిక్కిలి శ్రమపెడుతూ వచ్చిరి. గనుక మహమ్మదల్లీఖానుడున్ను స్మిత్ దొరగారున్ను వుభయులు ఆలోచించి తిరిగి చెన్నపట్టానికి పోవలసినదని నిశ్చయించిరి.

౨౫. కొలారులో యావత్తు యుద్ధపు సామానులున్న ఠాణా నిమిత్తం కర్నల్ లాంగ్ దొరగారిని కొంత సైన్యంతోనున్న వుంచి, మహమ్మదల్లీ ఖానున్ని వెంటబెట్టుకుని జనరల్ స్మిత్ దొరవారు సైన్యంతోకూడా కనమ దిగిపోయిరి. బహాదరుగారి పొంజు ముళుబాగల్ పర్యంతంపోయి అక్కడ యుద్ధం జరిగించి నందున వుభయుల తరఫున కొంతజనం హతమాయెను. తర్వాత కనమకింది రాజ్యములో వుంచివుండే ఠాణాలు శివాయ తతిమ్మా ఇంగ్లీషువారి పొంజు యావత్తు బందరుకుపోయెను.

౨౬. తర్వాత గుర్రంకొండకు మహారాష్ట్రుల తరఫునుంచి మీర్ అలీ రజాఖాను డనే ఆయన వచ్చి వుండెను. అతణ్ని తన తట్టు తీసుకోవలెనని బహాదరుగారు ఆలోచించి మదనపల్లిలో పోయి దిగిరి. అలీ జమా ఖా అనే ముసాయబు (అనగా అంతరంగ విహితుడు), అతణ్ని మీరుఅలీ రజా ఖానుడి తావుకు పంపించినందున, ఆయనగారు వెళ్ళి ప్రమాణపూర్వకంగా నమ్మకం ఇచ్చి గుర్రంకొండనుంచి బహాదరుగారి దర్శనానికి తీసుకుని వచ్చెను. ఆయన పూర్వం చేసి నటువంటి తప్పిదములు అన్నితోసివేసి, గుర్రంకొండ రాజ్యం అతనికి కాయం చేసి, ఆ దేశపు ఠాణా బందోబస్తుచేసి, అతణ్ని తన తావునవున్న సైన్యంసమేతు తనతోకూడా తీసుకొని తిరిగి శ్రీరంగపట్టపు రాజ్యంలో ఇంగ్లీషువారి ఠాణావున్న బారామహలురాజ్యం తాను తీసుకుని, సేలందోవను ప్రయాణమై వచ్చిరి.

౨౭. అక్కడినుంచి కనమకింది యావత్తు రాజ్యం విడిచిపెట్టి ఈరోడు అనే స్థలంలో ఇంగ్లీషువారి సేనాధిపతి కొంత సైన్యంతో వుండి వుండెను. ఆయన అక్కడినుంచి కరూరికి పోతూవుండగా ఆ సైన్యంమీదికి పోయి వాండ్లను కొట్టి ఈరోడు తీసుకొని ముందుగా కరూరికి పోయి అక్కడ అబ్దారు ఖా, మిరుజా బావర్ మొదలైనవారు, ఇంగ్లీషువారి సైన్యంలో వుండేవాండ్లు వారు, వీరి స్వాధీనములో చిక్కిరి.

౨౮. తర్వాత శ్రీరంగానికిపోయి తిరుచినాపల్లిమీదగా తంజావూరు దేశానికిపోయి ఆ రాజ్యం కొల్లపెట్టి, తంజావూరి దగ్గిరికి తాగానే అక్కడి రాజు సంధి చేయించి నాలుగు ఏనుగలున్ను, నాలుగు లక్షల రూపాయలున్ను ఇచ్చి తన రాజ్యం క్షేమంగా వుండేటట్టు చేసెను.

౨౯. అక్కడినుంచి పులిచేరికిపోయి అక్కడ సీమదొరలు అనగా ఇంగ్లీషు వారి[1] దర్శనం చేసి, అక్కడినుంచి ఆరికాటు రాజ్యములో ప్రవేశించి, ఆ రాజ్యం కొల్లపెట్టుతూ చెన్నపట్టం దగ్గిరికి సర్వధారి సంవత్సరములో ప్రవేశించెను

1. 'పరాసువారి' అని యుండవలయును.

30. జన్‌రల్ స్మిత్‌గారి వెంబడి వున్న ఇంగ్లీషువారి సైన్యమున్ను, బహాదరుగారి సైన్యమున్ను నాలుగు ఐదు ఆమడ ముంసు వెనకగా దిగుతూ వచ్చిరి. బహాదరుగారు యకాయకీన చెన్నపట్టానికి ముట్టుతూనే, గవర్నరు డుబుశే అనే దొరగారు కోటలోనే వుండి వకీలును పంపించి సంధి చేయించినందున, ఆ సంధికి బహాదరుగారు సమ్మతించిరి. బహాదరుగారి రాజ్యం ఎంతమట్టుకున్నదో అంత మట్టుకు ఇంగ్లీషువారున్ను, నవాయతు చందాసాహెబు మొదలైన ఆరికాటు జాగీరుదార్లు ఎందరువున్నారో వార్లనున్ను విడిచిపెట్టవలసినదనిన్ని, బహాదరుగారు తట్టున, పూర్వంనుంచి యుద్ధములో ఖైదుచెయ్యబడ్డ ఇంగ్లీషువారి జనాన్ని బహాదరుగారు విడిచిపెట్టేలాగుననున్ను, వుభయులకున్ను నిక్కలి స్నేహం కలిగి వుండేలాగుననున్ను సమ్మతించిరి.

31. ఈరీతిన కరార్లత్రో సలహా అయినందున, బహాదరుగారు తమసైన్యం సమేతు ప్రయాణమై ఘాటుమీదికి పోయిరి. కొలారులో వున్న కర్నల్ లాంగు దొరగారు తన సైన్యమునున్ను, యుద్ధసంసు చిక్కబడ్డటువంటిన్ని, కర్నల్‌గారి స్వాధీనం చేసినటువంటిన్ని జనులత్రోకూడా తనకు కావలసిన యుద్ధపు సామానులను తీసుకుని, మిగిలిన సామానులు కొలారులో పారవేసి ప్రయాణమై వచ్చిరి.

32. బహాదరుగారు, కొలారులో పారవేసిపోయిన సామానులు బెంగుళూరికి తెప్పించుకొని, తాను కొలారుకువెళ్ళి అక్కడ మకాంచేసి, రాజ్యాన్ని సైన్యాన్ని బందోబస్తుచేసి, సైనికుల జీతములకుగాను తనఖాలు మొదలైనవి ఇచ్చి, బెంగుళూరిలో వున్న టీపూ సుల్తానుగారినికూడా తీసుకుని, కడపకుపోయి అక్కడ వున్న అబ్దుల్ హలీంఖానుగారి దగ్గిర 3 లక్షల రూపాయలు పేషుకషు తీసుకుని, అక్కడినుంచి కర్నూలుకుపోయి అక్కడ మునివరు ఖాను అనే ఆయనగారిచేత 3 లక్షల రూపాయలు తీసుకుని, అక్కడినుంచి గద్వాలుకుపోయి ఆ పాళెగారుచేత పేషుకషు మొదలైనవి తీసుకొని, అంతట గుత్తి దగ్గిరికిపోయి అక్కడ కొందరు చిల్లర పాలెగాండ్లు వుండగా వాండ్లనద్ద పేషుకషు మొదలైనవి పుచ్చుకొనెను.

33. గుత్తి మురారిరావు ఘూర్పడేగారు హైదరుగారి దర్శనానకువచ్చి ఏనుగలు, గుర్రాలు మొదలైన వాటిని నజరుపెట్టినందున, ఆయనకు తిరిగి బహాదరుగారు వక ఏనుగనున్ను, శల్లాపాగానున్నిచ్చి మురారిరావుకు సెలవిచ్చి, అక్కడినుంచి బళ్ళారిజిల్లా ఆదవానితాల్లూకా పాళెగారు వద్దికిపోయి పేషుకషు నిమిత్తం ప్రశ్నోత్తరములు జరిగించినంతలో, ఆ పాళెగారు పేషుకషు ఇచ్చేటందుకు సమ్మతించనందున, ఆ కోట ముట్టడివేసి హల్లాచెయ్యవలెనని ప్రయత్నంచేసిరి; అయితే హస్తగతం కానందున, పేషుకషు పైకం వొప్పించుకొని, అక్కడినుంచి మజిలీల మీదుగా మదగమాలూరికివచ్చి ప్రవేశించెను.

3౮. ఇంతలో విరోధికృతు సంవత్సరమున సరియైన ౧౭౬౯ ఇంగ్లీషు సంవత్సరములో, పేషువే మాధవరావు తన దేశానుంచి ౬౦-౭౦ వేల గుర్రపు దళంతో వచ్చి ప్రవేశించిరి. ఈ వర్తమానం బహాదరుగారువిని, తరికేరి దోవను శ్రీరంగపట్టములో ప్రవేశించి, కొంత సైన్యాన్ని టీపూసుల్తాను, మీరుసాహెబు గార్ల వశాసయిచ్చి, మహారాష్ట్రుల సైన్యమును ఇరుపార్శ్వముల చుట్టుముట్టి పోయి యుద్ధంచేయ వలసినదని వాండ్లను ప్రయాణంచేసి పంపించెను.

3౯. పేషువా, వాండ్లు(అనగా మరాటీలు)కడూరు బాణావరపు సరిహద్దు గడిలోప్రవేశించి, సదరు కడూరు, బాణావరం, పెద్దబళ్లాపురం, నందిగెడ, కొలారు మొదలైన తాలూకాలు రాణావేసి, అక్కడినుంచి నిజగల్లుకు వచ్చి రాజ్యం యావత్తుదోచుకునిరి. నిజగల్లులో సర్దారు ఖాను అనే ఆయన మూడువేల జనంతో వుండెను. ఆ కోటను పేషువావాండ్లు ముట్టడివేసి కోటలో వున్న జనాన్ని హతం చేసిరి. మోర్చాలోవున్నటువంటి వారిలో పేషువే మాధవరావుగారి తమ్ముడైన నారాయణరావుకు గుండుతగిలి గాయం అయినందున, ఈవర్తమానం మాధవరావు గారువిని దరోబస్తు సైన్యముకున్న కిల్లా హల్లా చేసేలాగున, అనగా కోటమీద నుంచి లోపలికి దుమికేలాగున వుత్తరవుచేసి, కోటనున్ను కొండనున్ను తీసుకొనిరి.

3౬. అక్కడ యుద్ధములో గతించిపోగా నిలిచివున్న జనులను పట్టుకుని, ముక్కు చెవ్వు కోసి సర్దారుఖాను అనే వాణ్ని ఖైదుచేసిరి ఇదివరకే నారాయణ రావుకు శిక్ష అయివున్నది గనుక బహాదరుగారు సంధికి రాలేదు.

3౭. అందుమీద, త్రియంబకరావు మామా అనే ఆయనను ౯౦-౫౦ వేల సవార్లతోకూడా గుర్రంకొండ రాణాలో గుడిసెలువేయించి వుంచి, పేషువే మాధవరావుగారు భ్రాతృసహితంగా ప్రయాణమైపోయిరి. అంతట వర్షాకాలం గడచిన తర్వాత, త్రియంబకరావు మామా గుర్రంకొండ దేశానికి ముట్టడివేసి, కోటలో వున్న మీరుసాహెబు అన్న కొమారుడు సయ్యదుసాహేబు అనే ఆయన వుండగా, అతనితో మూడునెలలు యుద్ధంచేసి కడాపట మురారిరావుద్వారా సంధి జరిగించి గుర్రంకొండదేశం కోట సమేతు సదరు మామాగారి స్వాధీనంచేసిరి.

3౮. ఈ వర్తమానం శ్రీరంగపట్టములో బహాదరుగారువిని సైన్యమును కూర్చుకొని యుద్ధసన్నద్ధుడైయుండగా, త్రియంబకరావు మామా గుర్రంకొండనుంచి ప్రయాణమై బాళాపురానికి వచ్చిచేరెను. హైదరు తాలూకు కొంత సైన్యము బాళాపురంలోవుండగా త్రియంబకరావు మామాగారి సైన్యం అక్కడకిపోయి ఆ సైన్యాన్ని కొట్టినందున వారు హుత్తేరి దుర్గానికివచ్చి ప్రవేశించిరి.

౩౯. బహాదరుగారు శ్రీరంగపట్టంనుంచి మాగడికి విరోధికృతు సంవత్సర మాఘు మాసముకు సరిఅయిన ౧౭౬౮ ఇంగ్లీషు సంవత్సరములో ౧౨ వేల సవార్లు, ౧౫ వేల బారు, ౧౦ వేల కర్నాటకం, ౯౦ ఫిరంగులుతోకూడావచ్చి ముట్టిరి. అక్కడినుంచి మరాటీల సైన్యం చెన్నపట్నా తట్టు ప్రయాణమై మేలుకోట అనే గ్రామానికివచ్చి చేరెను. మరాటీల సైన్యంలోని బాజార్లు మొదలయినవి బహాదరుగారి సవార్లుకొట్టి తీసుకొనిరి. మరాటీల సైన్యం యావత్తు మేలుకోటకువచ్చి చేరిన తర్వాత ౧-౨ పర్యాయములు బలమైన యుద్ధం జరిగినందున, అక్కడవుండడం యుక్తంకాదని బహాదరుగారు ప్రయాణమై రాత్రికి రాత్రే శ్రీరంగపట్టానికి వస్తూవుండగా, మరాటీలు ఈ వర్తమానంవిని దరోబస్తు సైన్య సహితంగా తోణూరు దగ్గిరికివచ్చి అక్కడ బహాదరు సైన్యాన్ని ముట్టడివేసిరి.

౪౦. రెండు మూడు కోసులదూర పర్యంతం తుపాకులతోనున్ను, ఫిరంగులతోనున్ను యుద్ధంచేసినందున మరాటీల సైన్యములోవుండే ౫-౬ మంది గొప్ప సర్దారులు గతించిపోయిరి. త్రియంబకరావు మామాగారికి గుండుదెబ్బ తగిలి గాయం అయినది. ఆసమయంలో ౨౦-౨౫ వేల సవార్లు యేకమొత్తాన గుర్రములను నడిపించేటప్పటికి బహాదరుగారి సైన్యం చిరకహుల్లి అనే గ్రామందగ్గిర ఛిన్నాభిన్నమై పోయెను. ౪౫ మంది సర్దారులున్ను చచ్చిరి. బహాదరుగారి గుర్రపు దళానికి బకషి అనే గులామల్లి ఖా అనే ఆయననున్ను, మీరు అల్లీ రజా ఖాను మొదలైన మాతుబరు సర్దార్లున్ను మరాటీలచేతచిక్కిరి. బారు యిలాకా నారాయణరావున్ను లాలామియ్యా అనే బహాదరుగారి అల్లుడున్ను ఆయుద్ధమందు చచ్చిరి.

౪౧. బహాదరు, హైదరు (హైబత్?) జంగు, టీపూ సుల్తాను, బారకీ శ్రీనివాసరావు మొదలయిన ౨, 3 వేల సవార్లున్ను, ౨3 వేల బారున్ను శ్రీరంగ పట్టానికివచ్చి ప్రవేశించిరి. మరాటీలు బహాదరుగారి సైన్యంలోవుండే గుర్రాలు, ఫిరంగులు మొదలయిన సామానులు యావత్తు దోచుకునిపోయిరి. తర్వాత ౮ దినములలో బహాదరుగారు హతశేషులయిన సవార్లు మొదలయిన వారికివస్త్రాలు, ఆయుధములు మొదలయినవిన్ని తీసియిచ్చి కొంతసైన్యమునున్ను చేర్చుకుని నాలుగువేల గుర్రాలనున్ను, యెనిమిదివేల బారునున్ను కావలసిన యుద్ధపు సామానులనున్ను సిద్ధం చేసెను.

౪౨. మరాటీల సైన్యం ౮, ౧౦ దినములు తోణూరు దగ్గిర ముకాము చేసి అక్కడినుంచి శ్రీరంగపట్టం దగ్గిరవ్రండే యీరోడు గుట్టవద్ద దిగెను. బహాదరు గారు గొప్ప ఫిరంగులు మొదలయిన వాటితోకూడా సేనాసమేతంగా వెళ్లి ప్రతిదిన మున్ను వారితో యుద్ధంచేస్తూవచ్చెను. మరాటీలున్ను శ్రీరంగపట్టం కోటమీద

వెలదినముల పర్యంతం ఫిరంగులు గొట్టుతూ వచ్చినప్పటికిన్ని, బహాదరు తమ యిష్ట ప్రకారం సంధికిరానంపున కోటమీద తమయత్నం యేమిన్ని వుపయోగించదని తెలుసుకొని అక్కడినుంచి ప్రయాణమై బారామహలు, తలఘాటు, శంఖగిరి మొదలయిన రాజ్యములు దోచుకుంటూ శ్రీరంగపట్టం చుట్టుపట్టువున్న గళ్లలో తమ ఠాణాలు వేసుకునివుండిరి.

౮౩. అటుతర్వాత బహాదరుగారు తమసైన్యాన్ని దినేదినే అభివృద్ధిచేసి మరాటీల సైన్యంతో 3, ౪ పర్యాయములు యుద్ధముచేసి గెలిచెను. ఇదిగాక మరాటీల దేశంనుంచి కొంత రస్తున్ను, ఖజానానున్ను వస్తూవుండగా టీపూ సుల్తాను, బారకి శ్రీనివాసరావుగార్లతో కూడా కొంత గుర్రపు దళమునున్ను, బారునున్నయిచ్చి వారినికొట్టి ఖజానా మొదలయినవి దోచుకునే నిమిత్తం పంపించెను. వీరు సైన్య సహితంగా హోగలవాడి దగ్గిరికి పోగానే వారి రస్తు మొదలయినవి యెదురుగా వస్తూవున్నందున వాండ్లనుకొట్టి వారి సైన్యంలోనుంచి ౧౦౦౦, ౫౦౦ గుర్రాలున్ను, ఖజానా మొదలయిన సామానులున్ను దోచుకుని నగరం తట్టుపోయిరి.

౮౪. టీపూసుల్తానును నగరం సరిహద్దులలో వుండేటట్టుగా నిష్కర్ష చేసెను. ఇంతలో త్రియంబక మామాగారికి మహారాష్ట్రుల తరఫునుంచి, మీరు యిక్కడి సంగతులు పరిష్కరించుకుని రావలసినదని వుత్తరం వచ్చినందున, ఆసంగతి బహాదరుగారు తెలుసుకొని వకీలు మురారిరావు, అప్పాజీరావు ద్వారా ౨౫ లక్షల రూపాయలు యిచ్చేటట్లు సలహాకుదిర్చి, అందులో ప్రస్తుతం నగదు ౧౨ లక్షల రూపాయలు, యేనుగలు, ఆభరణములు మొదలయినవి ఆరు లక్షల రూపాయల మట్టుకున్న మట్టచేసి తతిమ్మా పైకముకుగాను సాహుకారు గుమాస్తా సోమిసెట్టి అనే ఆయనను కుదువ వుంచెను. అటుతర్వాత మరాటీల సైన్యం వారి దేశానికి వెళ్లిపోయెను.

౮౫. పైనచెప్పిన ఖరారు అయిన తర్వాత, పూర్వయుద్ధమందు మరాటీల చేతికి చిక్కిన బహాదరు తరఫు సరదార్లు మీరుసాహెబు, గులామ్‌లీ ఖాను మొదలయిన ౧౫౫ మంది మాతుబరు ఆసామీలను ౧౭౭౨ ఇంగ్లీషు సంవత్సరమునకు సరి అయిన నందన సంవత్సరము ఖైదులోనుంచి విడిచిపెట్టి శ్రీరంగపట్టముకు పంపించిరి. బహాదరుగారు తనపట్టంలోని సైన్యపు జనులకు కడియాలు, తోడాలు మొదలయిన ఆభరణములు విశేషంగా బహుమతిచేసి సైన్యమును వృద్ధిచేస్తూవుండెను.

౮౬. ఈప్రకారం ఒక సంవత్సరం గడచిన తర్వాత, బహాదరుగారు కొడగు దేశపువారికి, శ్రీరంగపట్టం వారికి పూర్వంనుంచి ద్వేషం కలిగివున్న సంగతి తెలుసు

కొని ఆరాజ్యం తీసుకోవలెనని సైన్యంతోకూడా పోయి కొడగు దేశమున్ను, ఆదేశపు రాజధాని అయిన మడికేరా అనే పట్టమున్ను తాణావేసి, ఆ రాజ్యాన్ని తాణావేసుకొన్న తరువాత అక్కడి బారానాడు జమీందార్లకు గుర్రాలు, వస్త్రములు, ఆభరణములు అనగా కడియాలు, తోడాలు మొదలయినవిన్ని, ఆస్తాబు గిరిన్నియిచ్చి వాండ్లు తనకు యింతమాత్రం పేషకషు యివ్వవలసినదని నిష్కర్ష చేసుకొని వారివారి తాలూకాలు వారివారి స్వాధీనంచేసి పంపించెను.

౪౭. కల్లికోటదేశం పూర్వం ఇంగ్లీషువారి స్వాధీనములోవుండి వుండెను. దాన్ని బహాదరువారు స్వాధీనపర్చుకున్న తర్వాత, నాయిమార్ దేశపువారు బహాదరుగారి గుండా స్వాధీనం చేసుకునివుండిరి. గనుక ఆసంవత్సరం ఆదేశమును తిరిగి తన సర్కారులో దాఖలు చేసుకోవలసినదని వుత్తర్వుచేసి, బారకీ శ్రీనివాసరావు, సయ్యదు సాహెబులను సైన్యం సమేతు పంపించినందున వారు కల్లికోట రాజ్యం యావత్తూ తాణావేసి శ్రీరంగపట్టంలోకి దఖలుపర్చుకొనిరి.

౪౮. జయ సంవత్సరమునకు సరి అయిన ౧౭౭౩ ఇంగ్లీషు సంవత్సరములో కొడగుదేశపు రాజు దేవయ్య అనేఆయన ఫరారి అయిపోయి బసవాపట్టం తాలూకాలో దాగివుండెను. ఆయనను జాడలుమీదపట్టి తీసుకునివచ్చి సంకిళ్లువేసి శ్రీరంగపట్టములో వుంచిరి.

౪౯. ఆసమయములో బహాదరుగారు అలీజమా ఖాను అనే తన వకీలు చేతికి ఆభరణములు మొదలయినవిన్ని, ఖిల్లతున్నియిచ్చి, గోవర్ధనదాసుకున్ను, మహమ్మదల్లీ ఖానుడికిన్ని, ఆయన కుమారుడికిన్ని చెన్నపట్టంలో యివ్వవలసినదని విజయ సంవత్సరమునకు సరిఅయిన ౧౭౭౪ ఇంగ్లీషు సంవత్సరములో పంపించెను. సదరు ఆలీజమా ఖానుడు చెన్నపట్టముకువచ్చి వీరల దర్శనంచేసుకుని ఖిల్లతు మొదలయినవి యిచ్చిన తర్వాత ఆ వకీలును నాలుగు, అయిదు నెలలువుంచుకొని తిరిగి బహాదరుగారికిగాను సదరు వకీలు మారిషత్తు యేనుగ, గుర్రాలు, యింకాకొన్ని అపరూప వస్తువులున్ను, వకీలుకు వస్త్రములు మొదలయినవిన్ని యిచ్చి తమ తావునవుండే మీరు బాకరు, పతే అల్లీ ఖాను అనే వారిని సహాయంగాకూర్చి బహాదరుగారి తావుకు పంపించిరి.

౫౦. శ్రీరంగపట్టములోవుండే వకీలు వితోపంతులు అనే ఆయనను ఖైదు చేసిరి. ఇంతలో పేషువే మాధవరావు జయ సంవత్సరములో చచ్చిపోయినాడని వర్తమానం వచ్చినందున సిరా, మద్దిగిరి, చన్నరాయదుర్గం, గుర్రంకొండ మొదలయిన స్థలములు పూర్వంనుంచి మరాటీల స్వాధీనములోవున్నవి గనుక, యీసమ

యంలో తమస్వాధీనం చేసుకోవచ్చునని టీపూసుల్తాను వెంబడి కొంతసైన్యమును యిచ్చి బహాదరుగారు పంపించినందున, ఆయనపోయి సిరా మొదలయిన దేశములు స్వాధీనంచేసుకుని గుర్రంకొండకు ముట్టడివేసి, నాలుగు అయిదు నెలలలో మరాటీల స్వాధీనములోవున్న యావత్తు దేశములున్ను తీసుకుని తమ తర్ఫున ఠాణాలు వేసిరి.

౫౧. బహాదరుగారు శ్రీరంగపట్టానుంచి బెంగుళూరికిపోయి, హొసుకోట, పెద్దబళ్లాపురం మొదలయినవి స్వాధీనం చేసుకొనెను. టీపూ సుల్తానుగారున్ను సైన్యముతోకూడ లష్కరులో ప్రవేశించి నందున యావత్తు సైన్య సహితంగా బహాదరుగారు శ్రీరంగపట్టానికి ప్రవేశించి, విస్తారం గుర్రాలను తబేలా నిమిత్తం ఖరీదుచేసి, దేశదేశాలలోవుండే గొప్పగొప్ప గుర్రపు సవార్లను వుత్తరములు వ్రాయించి పిలుపించి సైన్యమును వృద్ధిచేస్తూ వచ్చెను.

౫౨. ఇంతలో బసాలతు జంగుగారి సైన్యం బళ్లారిదేశములో ముట్టడివేసి వున్నదని తెలిసి, తాను సమస్త సైన్యంతోటి ప్రయాణమై యకాయకీన అక్కడ ప్రవేశించెను. అక్కడ బసాలతు జంగుగారి దివాన్ భోజరాజు అనే ఆయనయున్నూ ఫ్రాంసువారిలో లారి అనే దొరయున్ను, ర, ౫ వేల బారుతోటి వుండిరి. హైదరు గారు ర, ౫ గడియలు వారి సైన్యంతో యుద్ధంచేసి వారిసైన్యాన్ని ఛిన్నాభిన్నం చేసెను. ఆసమయంలో దివాన్ భోజరాజు చనిపోయెను. లాలి అనే ఫ్రాంసుదొర కొన్ని గుర్రములతోకూడా పరారి అయిపోయెను. అటుతర్వాత బళ్లారిదేశం తమస్వాధీనం చేసుకుని దాన్ని బందోబస్తుచేసి అక్కడినుంచి ఆదవాని దేశమునకు పోయి అక్కడ బసాలతు జంగుగారివల్ల తనకు లక్ష వరహాలు పేషకషు యిచ్చే లాగున నిష్కర్ష చేసుకునిరి. అంతకు పూర్వం ౬, ౭ నెలల క్రిందట పునహాదేశంలో రఘునాథరావుగారు, నారాయణరావుగారిని కొట్టి సింహాసనం మీద కూర్చుని వుండిరి; గనుక వారు (అతడు?) దక్షిణదేశంమీదికి యుద్ధసన్నద్ధుడై కృష్ణానది వరకు వచ్చెను.

౫౩. ఈవర్తమానం బిని విసాజి పంతులు విని వారి దగ్గిరవున్న ప్రధాని వెంకప్ప, ఇగ్గిలి శ్యామరావు గార్లను సదరు రఘునాథరావుగారి దగ్గిరికి పంపించెను. వారికి వీరితో అగత్యమైనపని వున్నందున తనదగ్గిరవ్రండె తన బావమరిది అయిన బాజీరావు బర్వేగారికి ౧౫౦౦ గుర్రాలు యిచ్చి విసాజీ పంతుల దగ్గిరికి పంపించి నందున, ఆయనవచ్చి బహాదరుగారి దర్శనం చేసినంతలో వారికి ఖిల్లతులు అనగా వస్త్రములు మొదలయినవి యిచ్చి తనదగ్గిర వుంచుకొనెను. ఇంతలో బారాబాయీ లకు, శ్రీమంతు రఘునాథరావుగారికి మనస్తాపం కలిగినందున, రఘునాథరావుగారు హిందుస్తానీ దేశానికి వెళ్లిపోయిరి. అయితే బాజీరావు బర్వేగారికి ఎరిదేశమునకు పోవడముకు వల్లపడక పోయినందున హైదరుగారి దగ్గిర నిలిచెను.

౫౮. కొడగుదేశపువారు తిరిగి షరారతు చేసినందున, వారిని శిక్షించి వారి స్వాధీనంలోని ఘనమయిన జమీందార్లను తూకున తీయించి రాజ్యం బందోబస్తుచేసి, అక్కడి కిల్లేదారు మొదలయిన వారిని ఠాణామీద వుంచెను. తర్వాత దరోబస్తు సైన్యంతోటి చిత్రదుర్గం, రాయదుర్గం, హరపనహల్లి మొదలయిన రాజ్యముల మీదికిపోయి వారు బాకీవున్న 3, ౪ సంవత్సరముల పేషుకషు పైకం తీసుకొని ఆ పాళెగార్లను తన సైన్యముతోకూడా వుంచుకొనెను.

౫౯. మన్మథ సంవత్సరానికి సరిఅయిన ౧౭౭౫ ఇంగ్లీషు సంవత్సరములో షా నూరుల్లా అనే ఆయన నగరు తాలూకా అమీలు పనిలో వుండెను. ఆయన గొప్పమనిషి అనియెంచి ఈరాను దేశముకు పంపించవలెనని నిశ్చయించి ఆభరణములు, వస్త్రములున్ను, ఒకయేనుగ, ౨ పాలకీలు, మరిన్ని ఆదేశములో లేనటువంటి అపూర్వ పదార్థములున్నుయిచ్చి, సదరు దేశమునుంచి కొంత సైన్యమున్ను తీసుకుని రావలసినదనిచెప్పి వాడమీద ప్రయాణంచేసి పంపించెను.

౬౦. పైన చెప్పిన షా నూరుల్లా అనే ఆయన ఈరాను దేశముకు పోయినంతలో అక్కడి బామషా ఖరీం అనే ఆయన ౩౦, ౪౦ వేల సవార్లను యిస్తిక పాలు పంపించి సదరు షా నూరుల్లా ఖానుగారిని తనపట్టంలోకి పిలిపించి వారికి విందు మొదలయినవి చేయించి మిక్కిలి మర్యాదగావుంచెను. తర్వాత షా నూరుల్లాగారు ఖాదుషాగారి దర్శనంచేసుకుని యిక్కడినుంచి తాను తీసుకుని పోయిన పదార్థములను యావత్తు వారికి ముట్టచేసినంతలో, వారు ఈరాన్ దేశపు గుర్రాలు మొదలయిన అపరూప పదార్థములను తనవకీలు ప్రధానుల వశంగాయిచ్చి సదరు షా నూరుల్లాగారిని వాడమీద ప్రయాణంచేసి పంపించెను. బహాదరుగారు శ్రీరంగపట్టణములో వుండగా వీరు కొడియాల మీదనుంచి దుర్ముఖినామ సంవత్సరమునకు సరిఅయిన ౧౭౭౬ ఇంగ్లీషు సంవత్సరములో బహాదరుగారి దగ్గరికివచ్చి చేరిరి.

౬౨. వారి వకీలు ప్రధానులున్ను బహాదరుగారి దర్శనం చేసుకొనిరి. నౌకరి నిమిత్తం వచ్చిన వెయ్యిమంది మొగల్ వారికి గుర్రపు సవార్లలో జీతం నిష్కర్ష చేసి, సర్కారు గుర్రాలుయిచ్చి, దస్తాలు (అనగా వక దస్తాకు ౧౦ వేల పొంజు) నిర్ణయించి కొలువులో వుంచిరి. వకీలు ప్రధానులకు ఖిల్లతులు అనగా వస్త్రములున్ను, నగదు పైకమున్నుయిచ్చి మరికొంత సైన్యాన్ని ఆదేశమునుంచి తెప్పించే నిమిత్తం ౫౫ వేల చానారికాసులు యిచ్చి వీరివెంబడి తనపద్దనున్న వక మాతుబరు వకీలునుయిచ్చి కొడియాలదేశం దగ్గర వాడమీద యెక్కించి ఈరాను దేశముకు పంపించెను.

౫౮. వీరు పోతూవుండగా కొచ్చిరాజ్యం దగ్గిర సముద్రములో వాడ తుపాను తగిలి దరోబస్తు సామానులున్ను నష్టమైపోయెను. కొందరు జనులున్ను మృతి బొందిరి. కొందరు వాడకళాసులు మొదలయినవారు శ్రీరంగపట్టముకువచ్చి ప్రవేశించిరి. వాడలోవున్న రొక్ఖ ద్రవ్యం మరివక రేవులో వుండేవారికే లభ్యమాయెను. వకీలు, ప్రధానులు మొదలయినవారు ప్రాణం తప్పించుకుని, సూరత్తు బందరుకువచ్చి అక్కడినుంచి తమ దేశములకు వెళ్లిపోయిరి.

౫౯. తర్వాత గుత్తి మురారిరావు మీదికి బహదరు యుద్ధానికిపోయి మన్మథ సంవత్సరముకు సరిఅయిన ౧౭౭౫ ఇంగ్లీషు సంవత్సరములో గుత్తికి ముట్టడి వేసినంమున ౨, 3 నెలల పర్యంతం మురారిరావుగారు యుద్ధంచేసిరి. బహదరుగారున్ను అనేక విధముల యుక్తియుక్తంగా యుద్ధంచేసే వరకు మురారిరావుగారు బహదరుతో కడాపట సంధిచేసినంమున బహదరుగారు, యిచ్చిన కాలు మీద కొండమీదనుంచి కిందికి దిగివచ్చినంతలో దారాపుత్ర సహితంగా సదరు మురారిరావును పట్టుకొని శ్రీరంగపట్టానికి పంపించి అక్కడ ఖైదులోవుంచి గుత్తి కొండ మీదవున్న మురారిరావు తాలూకు దరోబస్తు సామానులున్ను, ౧౭ లక్షల రూపాయలు కనుబడిఅయ్యే ఆరాజ్యమున్ను, బహదరుగారు స్వాధీనంచేసుకుని అక్కడ తనతానావుంచి అక్కడినుంచి శ్రీరంగపట్టానికి ప్రవేశించి అక్కడ ౫, ౬ నెలలు మకాంచేసి వుండిరి.

అప్పట్లో హైదరుతోకూడవున్న సైన్యంయొక్క తపిసీలు :-

౯,౦౦౦ తబేలా గుర్రాలు
౨౦,౦౦౦ బారు
౧౨,౦౦౦ హజూరిలోవున్న పాయదాలు
౫౦ ఫిరంగులు.

ఇంత సైన్యం వున్నప్పటికిన్ని యింకా సైన్యాన్నే వృద్ధిచేస్తూవుండెను. ఆసమయములో ఖైదులోవున్న మురారిరావును కబాలమర్గముకు ప్రయాణంచేసి పంపించెను.

౬౦. ఇట్లావుండగా మిర్జి పరశురాం బావు గారి తమ్ముడు పాండురంగరావున్ను, మురారిరావుగారి దత్తుపుత్రుడు శివరాం భావున్ను, గజేంద్రగడ స్వభానురావుయొక్క కుమారుడున్ను, యిరువై వేల సవార్లతో ధారువాడ ఆక్రాంతములకు వచ్చిరి. ఈవర్తమానం బహదరుగారువిని మహమ్మదల్లీ కుముదాను వెంబడి ౧౦ వేల బారు, ౫ వేల గుర్రపు సవార్లనుయిచ్చి వారిమీదికి పంపించెను. సదరు కుముందాను ధారువాడదేశం ఆవల మహారాష్ట్రులతో యెదురు

తాకి యుద్ధంచేసినంతలో పేషువారి సైన్యం బహదరుగారి సైన్యం యెమట నిలువలేక పారిపోయెను. ఆసమయంలో బహదరుగారి సైనికులు వారివెంట తగిలి మూడుకోసులదూరం పర్యంతం కొట్టిరి. అప్పట్లో ఏవేల సవార్లున్ను, యేనుగలు, ఫిరంగులు మొదలయిన సామానులు బహదరుగారి కుముందానుకు చిక్కినంమన సామానులతోకూడా సదరు సవార్లను శ్రీరంగపట్టానికి తీసుకొనిపోయి అక్కడ పహారాలోవుంచిరి. తమకు మిక్కిలి జయం కలిగినదని తనసైన్యంలో వుండే కుముందాను మొదలయిన వార్లకు యినాంలు యిచ్చి వారిని సంతోషపెట్టిరి.

౬౧. ఇంతలో నిజామల్లీఖానుడి తరఫున వున్న నిర్మల తాలూకా పౌంజుదారు ఇబ్రాహిం ఖాను ధ్వంసా అనే ఆయన ౧౦-౧౫ వేల బారు, ౧౦ వేల గుర్రాలు, ఫిరంగులు మొదలయిన యుద్ధపు సామాషలసమేతు గుత్తి దగ్గిరికివచ్చి చేరెను. ఈవర్తమానం బహదరుగారు విని శ్రీరంగపట్టంనుంచి దుర్ముఖి సంవత్సరముకు సరిఅయిన ౧౭౭౬ ఇంగ్లీషు సంవత్సరములో ప్రయాణమై వారి సైన్యమునకు సమీపంగావచ్చి దిగెను. బహదరుగారి సైన్యం విశేషించి వున్న దని ఇబ్రాహిం ఖాను ధ్వంసాగారు ఆలోచించి తన సైన్యాన్నికూడా తీసు కుని హైదరాబాదుకు వెళ్ళిపోయెను.

౬౨. అంతట చిత్రదుర్గం పాళెగాడు మంచి సిపాయి అనిన్ని, మిక్కిలి సైన్యాన్నికలిగి వున్నాడనిన్ని తెలిసి వాణ్ని యేలాగునయిన గర్వభంగం చెయ్యవలెనని బహదరు ఆలోచించి ఆయనకు ద్వేషులయిన రాయదుర్గం, హర పనహళ్ళి పాళెగాండ్లను కూడాతీసుకొని చిత్రదుర్గం పాళెగాడిమీద దండెత్తి ఆ చిత్రదుర్గం దగ్గిర దిగిరి. బేడరు ప్యాదాలు ౧౫ వేలు, సవార్లు 3 వేలు యింకా కొన్ని యుద్ధపు సామానులు మొదలయిన వాటితో తమ స్థళములు కాపాడు కుంటూ వుండిరి. ఆ దుర్గం విశేషించి కఠినమయిన ప్రదేశంగా వుండెను.

౬౩. ఇట్లా వుండగా బహదరుగారు మిక్కిలి శ్రమ తీసుకుని మోర్చాలు కట్టి ప్రతి దినమున్ను యుద్ధంచేస్తూ వుండెను. పాళెగాడు ప్రతిదినం ఆ మోర్చాల మీదపడి శత్రు సైన్యాన్ని సంహరిస్తూ వచ్చెను ఈ ప్రకారం వుభయ సైన్య ములున్ను మూడు నెలలు యుద్ధం చేసినందున, వుభయుల తరఫు సైన్యము లలో విశేషించి జనులు మృతి బొందిరి. అంతట బహదరు పాళెగాడి చుట్టు వున్న దరోబస్తు రాజ్యంలో తన తాణాలువేసి, విశేషించి ద్రవ్యం పోగుచేసి పాళెగాడి తాలూకు రెండువేల బేడరు ప్యాదాలును పట్టి తీసుకునివచ్చి సున్నతు చేసి తుర్క మతములో కలిపెను.

౬౮. ఇంతలో పునహాదేశంనుంచి హరిపంతు ఫట్‌క్యా అనే ఆయన, మానోజీ ఫాకడా అనే ఆయన యీ ఉభయులున్ను 30, 40 వేల గుర్రాలతో కృష్ణానదిదాటి అనెగొంది దేశానికి వచ్చినారని చిత్రదుర్గం పాళెగాడు వినిహైదరుకు 13 లక్షుల వరహాలు యిస్తానని సంధి చేయించి సైకం యివ్వక యెగవేసెను. అయితే మరాటీల సైన్యం వచ్చివున్నందున ఈ సమయంలో మోర్చాలు వుంచడం యుక్తంకాదని మోర్చాలు తీయించి మరాటీలమీదికి బహదరు యుద్ధానికి పోయెను.

౬౯. ఆ సమయంలో రఘునాథరావున్ను, ఆయన బావమరది బాజీరావున్ను మరాటీల సైన్యంలో వుండిరి; గనుక వారి తట్టునుంచి వచ్చియున్న మానోజీ ఫాకడా అనే ఆయనకు ఆరు లక్షుల రూపాయిలు యిచ్చేటట్టు బహాదరు నిష్కర్ష చేసి, తనకున్ను మరాటీలకున్ను యుద్ధం ప్రసక్తించినప్పుడు 10 వేల గుర్రపు సవార్లతో తనకు సహాయంగా రావలసినదని చెప్పినందున, ఫితూరి చేసి ఆయనగారు సమ్మతించినట్లు వుభయులున్ను వుత్తర ప్రత్యుత్తరములు జరిపించుకొనిరి. అందుమీదట బహాదరుగారు తుంగభద్రానది ఒడ్డున రారావి అనే గ్రామం దగ్గిర మరాటీలతో యుద్ధం చెయ్యడమునకు వుపక్రమించెను.

౭౦. ఆ సమయములో బహాదరుగారి సైన్యము మరాటీల సైన్యమునకు యెదురుగుండా నిల్వబడి వుండెను. అప్పుడు మానోజీ ఫాకడా తట్టునవున్న సవార్లు సమయం చూచుకొని హైదరుగారి సైన్యములో కలిసిపోవలసినదని, వేరే మరివక ప్రదేశమందు నిలిచియుండిరి. అప్పట్లో (షుతర సవారు) అనగా ఒంటె మీద యెక్కిన వక మనిషి, హైదరు తరపునుంచి, మానోజీ ఫాకడాగారి దగ్గిరికిన్ని, మానోజీ ఫాకడాగారి దగ్గిరవున్న సవారు, అదేప్రకారం ఒంటెమీద యెక్కి హైదరుగారు దగ్గిరికిన్ని వస్తూ పోతూ వుండిరి. ఈ సంగతి హరిపంతు ఫట్‌క్యాగారికి తెలిసి యిదియేమో ఫితూరిగా వున్నదని యెంచి తన సైన్యముతో మానోజీ ఫాకడా సైన్యమును పట్టి తెప్పించి, ఆరు పరుగులదూరం వెనక్కు పోయి దిగేలాగున వుత్తర్వుచేసి, సదరు మానోజీ ఫాకడామీద పహారా వుంచెను.

౭౧. ఆ సమయములో పహారాలోవున్న మానోజీ ఫాకడాగారు 200 గుర్రాలతోటి పరారి అయిపోతూవుండగా, హరిపంతు ఫట్‌క్యాగారు వెనుక తగిలి, వారిని తరిమి పట్టుకునేటప్పటికి వీరికి వారికి చెయ్యి కలిసినందున అప్పట్లో మానోజీ ఫాకడాకు గాయం తగిలినది. అంతేట 30 సవార్లతోకూడా తప్పించుకొనిపోయి యేరు ఆవలి గట్టునవుండే బహాదరు సైన్యములో ప్రవేసించెను.

హరిపంతు ఫట్‌క్యాగారు మానోజీ ఫాకడాగారి ఆభరణములు మొదలయిన వస్తువులను గ్రహించుకొని అతని దారాపుత్రాదులను ఖైదుచేసెను.

౬౮. తదనంతరం ఫట్‌క్యాగారు యోచనచేసినది యేమంటే: ఈ సంవత్సరం బహదరుతోటి యుద్ధం చెయ్యడం యుక్తంగా వుండలేదనిన్ని, మాతుబర్ సరదారుడి తట్టునుంచి ఫితూరి అయివున్నది కనుక తిరిగి దేశంలోకి వెళ్ళడం యుక్తమనిన్ని తలచి, దరోబస్తు సేనలతోకూడా ప్రయాణమై వారి దేశానికి పోయిరి.

౬౯. హైదరు మానోజీ ఫాకడాగారి దర్శనముచేసి యేనుగ, గుర్రాలు, డేరాలు మొదలయిన యావత్తు సామానులున్ను యిచ్చి అతనికి చాలా ధైర్యము కలుగజేసి తనతోకూడ వుంచుకునెను.

౭౦. బహదరుగారు తిరిగి చిత్రదుర్గానికివచ్చి ముట్టడివేసినందున, అక్కడి పాలెగాడున్ను, ఆతని సహోదర్లు మొదలయినవారున్ను, బహదరు కట్టిన మోర్చాలమీదికివచ్చి యుద్ధం చేసేటప్పుడు, అతనికిన్ని, అతని సహోదరకున్ను గాయములు అయినవి. అప్పట్లో సదరు పాళెగాడి తరపునవున్న ఎ, 3 వేల మ్లేచ్ఛ జనులు ఫితూరిచేసి బహదరులో కలిసినందున, పాళెగాడు నిర్వహించలేక సంధి జరిగించి, బహదరుగారి లష్కరులోకి పాలకిమీద వచ్చెను. అతనికి డేరా మొదలయిన సామానులు యిచ్చి అందులోనుంచి, అతనిమీద బందోబస్తుగా పహారా వుంచెను. దుర్గంమీదవున్న కోటలోవుండే సదరు పాళెగాడి తాలూకు దారాపుత్రాదులను బయటికి తీయించి వారినిన్ని సదరు పాళెగాడినిన్ని, శ్రీరంగపట్టానికి పంపించి అక్కడ భార్యా భర్తలను ప్రత్యేకముగా ఖైదీలో వుంచెను.

౭౧. సదరు దుర్గములోవున్న నగదు పైకమున్ను, ఆభరణములు మొదలయిన సామానులున్ను దరోబస్తు తెప్పించుకొని తన సర్కారులో దాఖలు చేసుకొని, సదరు దుర్గమున్ను, రాజ్యమున్ను బందోబస్తుచేసి, అక్కడి కోట విచారణయున్ను, రాజ్య విచారణయున్న హయూజు అనేవాడి స్వాధీనంచేసి విశేషసైన్యంతోటి అతణ్ని అక్కడనే యుంచెను.

౭౨. అక్కడినుంచి మరాటీల రాజ్యంమీదికి యుద్ధానికిపోయి బంకాపురం, ధారువాడ, గజేంద్రగడ, బాదామి, యాదవాడ మొదలయిన దేశములను తన స్వాధీనం చేసుకొని ప్రతి స్థళములోనున్ను, తన తాణాలు నిశ్చయించి దేశ

విచారణ నిమిత్తం ఆమీలుదార్లు మొదలయిన నవుకర్లను వుంచి రాజ్యం బందోబస్తు చేసెను.

23. ఈ ప్రకారం కొన్నిదినములు మరాటేల రాజ్యమందుండి అక్కడినుంచి ప్రయాణమై కడప దేశంమీదికి యుద్ధానికివచ్చెను. కడపదేశపువారున్ను బహదరుతో యుద్ధం చెయ్యడమునకు యత్నీకృతులై వుండిరి. ఆ సమయములో బహదరుగారి దళం మిక్కిలి బలమైనది గనుక కడపదేశపు నవాబుగారితోటి యుద్ధంచేసి ఆ నవాబును పట్టుకునిరి. తర్వాత ఆదేశం యావత్తు బహదరుగారు తన స్వాధీనమందు వుంచుకొని సిద్ధవటం దేశానికి ప్రయాణమై పోయిరి.

24. కడపదేశపు యుద్ధంలో దొరకబడ్డ పఠాన్లు 6౦ మంది జనులు, బహదరుగారు దిగివుండే ప్రదేశమునకు ఎదురుగానున్న, సమీపముగానున్న, వున్నందున రాత్రివేళ, యీ యెనభై మంది జనులున్ను, తమచుట్టు పహారా వున్న జవాన్లను కొట్టి, అక్కడవున్న కత్తులు మొదలయినవి తీసుకొని, బహదరుగారి దేవిడిలో జొరబడగానే, బహదరుగారున్ను, వారి సైన్యమున్ను భయభ్రాంతులైరి. బహదరుగారు తా నున్న యిల్లు విడిచిపెట్టి బయటికివచ్చి, వకతట్టున నిలుచుని వుండెను. ఆ చీకట్లో ఇద్దరు పఠాన్లు యింట్లోకిపోయి, బహదరుగారు మామూలుగా కూర్చునే పరుపుమీదవున్న దిండునుచూచి, అది బహదరు అని భ్రమిసి దాన్ని కత్తితో అనేకమయిన దెబ్బలు కొట్టేటప్పటికి, అక్కడ వుండే బహదరుగారి నౌకర్లు వాని యిద్దరినిన్ని నరికివేసిరి. తతిమ్మా జనులను అందరిని పట్టుకొని వాండ్ల చేతులలోవుండే ఆయుధములు తీసుకుని, పెడ్రెక్కలను విరిచికట్టిరి; మరిన్ని బహదరుగారి ఆజ్ఞప్రకారం వాండ్లను కాళ్లుచేతులు కోయించిరి.

25. సిద్ధవటమనే గ్రామములో నడిచిన యీ వర్తమానం, కడప నవాబు హలీఖానుడు విని బహదరుగారితో సంధి జరిగించి, కౌలుకరారుతో కోట విడిచిపెట్టి బయటరాగానే, వారినిన్ని, వారి దారాపుత్రాదులునున్ను ఖయిదు చేసి శ్రీరంగపట్టమునకు పంపించెను. బహదరు తరపున ఠాణావేసివున్న, కడపదేశం యావత్తున్ను మీర్ అలీ రజా ఖాను డనే వాడి స్వాధీనంచేసి తాను శ్రీరంగ పట్టమునకు వచ్చెను.

26. ఇట్లావుండగా బహదరుగారు, ఢిల్లీ దేశానికి బాల ముకుందదాసు సాహకారునున్ను, కారువాన్ షుజాయత్ ఖాను అనేవీర్లవశాన అలీ గౌహర్ బాదుషాకు రెండు లక్షల రూపాయలు నజరుయిచ్చి, హైదరాబాదు సుబా తన

పేటికి సనదు పుట్టించుకుని, అక్కడవుండే జైనిమతస్తులలో సౌందర్యవంతుల యిన కొందరిని, తనతావున నౌకరి చెయ్యడముకు కుదిర్చి పిలుచుకుని రావలసిన దని పంపించెను.

22. వికారి సంవత్సరములో సౌణూరు నవాబు అబ్దుల్ హకీం ఖాను డితో, బహదరుగారు స్నేహంచేసి తన కుమారుడైన కరీం సాహెబుకు, సదరు అబ్దుల్ హకీం ఖానుడి కుమార్తెను యివ్వవలెనని, బహదరుగారి కొమార్తెను సదరు అబ్దుల్ హకీంఖానుడి కుమారుడైన అబ్దుల్ ఖైరు ఖానుడికి యివ్వవలెనని నిష్కర్ష చేసిరి.

23. మరిన్ని సౌణూరు రాజ్యములో సగం రాజ్యమయిన 11 మహళ్లు పూర్వం మరాటీలు తీసుకొనివున్నందున, అవి బహదరుగారి స్వాధీనంలో వుండెను. గనుక వాటిని తన కుమారుడైన అబ్దుల్ ఖైరు ఖానుడికి యివ్వవలసినదని సౌణూరు నవాబు అబ్దుల్ హకీం ఖానుడు అడిగినందున అదేప్రకారం యిచ్చేటట్లు వొప్పు కున్నారనిన్ని, అయితే సదరు అబ్దుల్ ఖైరు ఖానుడు రెండువేల గుర్రాలతోటి తన దగ్గిర కొలువు కొల్వవలసినదని బహదరుగారు చెప్పినట్టున్ను, కరారు అయినది. అటు తర్వాత నవాబు హకీం ఖానుడు పెండ్లి సామానులు సిద్ధం చేసుకుని, దారా పుత్రాదులతోటికూడా శ్రీరంగపట్టానికివచ్చి, మిక్కిలి గొప్పగా పెండ్లి చేసిరి. వుభ యులకున్ను చేరి 3, 4, లక్షల రూపాయలు ఖర్చు అయినవి. వివాహం ముగిసిన తర్వాత బహదరుగారు సౌణూరు నవాబుకు యేనుగ, గుర్రం, ఆభరణములు మొదలయినవి యిచ్చి వారి దేశమునకు పోవడముకు సెలవిచ్చి పంపించెను.

24. పూర్వం బాళాపురం యుద్ధములో పరారి అయిపోయిన, ఫ్రెంచి దొర మూసా లాలి అనే ఆయన హైదరాబాదులో కొలువు అయివుండెను. బహదరుగారు 4 వేల రూపాయలు ఆయన ఖర్చుకు పంపించి పిలుపించు కొనెను. ఆయనానున్ను, ఆయన తాబేలోవున్న 200 వందల ఫ్రెంచి దొర లున్ను, 100 తురుపు నవాల్లున్ను, వెయ్యి బారున్ను, 4 ఫిరంగులతో వికారి సంవత్సరముకు సరియైన 1122 ఇంగ్లీషు సంవత్సరములోవచ్చి బహదరుగారి దర్శనం చేసుకొనెను. ఆయనకు నెల 1 కి రెండువేల రూపాయలు జీతం నిష్కర్ష చేసి తతిమ్మా జనులకు జాబితాప్రకారం జీతములు నిష్కర్ష చేసి నౌక రిలో వుంచెను.

25. తర్వాత పేషువా తరఫు వకీలు, సదరు వికారి సంవత్సర మాఘ మాసములో గణేశరావు, గోవిందరావు అనే సదార్లు వెంబడి ఆభరణములున్ను,

వస్త్రములు మొదలయినవిన్ని యిచ్చి అవి పెండ్లి సంమంధపు వస్తువులని వుత్తరంవ్రాసి బహాదరుగారి తావుకు పంపించెను. ఆ యిద్దరున్ను బహాదరుగారి దర్శనం చేసుకొని, తాము తెచ్చిన ఆభరణములు మొదలయినవి వారికి ముట్ట చేసిరి; తర్వాత సదరు గణేశరావు, గోవిందరావు బహాదరుతోటి ప్రశ్నోత్తరములు జరిపించినది యేమంటే: తమ ప్రభువైన రఘునాథరావుగారికిన్ని ఇంగ్లీషు వారికిన్ని యుద్ధం ప్రసక్తి అయ్యేటట్టు వున్నది గనుక, వకవేళ యెచ్చుతక్కువలకు మీరు వారికి స్నేహితులుగా వుండివలసిదనిన్ని, అట్లా మీ తాత్పర్యం వున్న పక్షమందు మేము ఇంగ్లీషువారితోటి యుద్ధం చెయ్యడమునకు ప్రయత్నం చేస్తున్నామనిన్ని చెప్పిరి. అందుకు బహాదరుగారు సమ్మతించిరి. మరిన్ని మరాటీలకు అంతకు పూర్వం 3, 4, సంవత్సరములనుంచి బహాదరుగారు పేషుకషు యివ్వకుండా వున్నాడు గనుక, అందుకు చెల్లుగా 17 లక్షల రూపాయలున్ను వకయేనుగ, వస్త్రములు, ఆభరణములు మొదలయినవిన్ని యిచ్చి పంపించెను.

౯౧. బహాదరుగారు కనుమ కిందిరాజ్యం మీద యుద్ధం చెయ్యడమునకు నిశ్చయించి, యీ అడుగున వ్రాసిన తన సైన్యము అనగా:—

౧౪,౦౦౦ తబేలా గుర్రపు సవార్లు, పద్నాలుగు వేలు
౧౨,౦౦౦ సిలేదారు గుర్రపు సవార్లు పన్నెండు వేలు
౨౦,౦౦౦ బారు ఇరువై వేలు
౧౨,౦౦౦ కర్నాటకం ప్యాదాలు పన్నెండు వేలు
౫౮,౦౦౦ యూరపియెనివిడి వేల

సైన్యమున్ను, ఫిరంగులున్ను సహాయార్థమై వచ్చిన, హరపనహల్లి, రాయదుర్గం, హవసూరు, సావనూరు మొదలయిన పాలెగాండ్లు సమేతు ప్రయాణమై శార్వరి సంపత్సరమున సరిఅయిన 1720 ఇంగ్లీషు సంవత్సరములో బెంగుళూరు ప్రవేశించి, శ్రీరంగాపట్ట కనుమదిగి తన సైన్యములోనుంచి, అయిదువేల గుర్రపు సవార్లను కరీం సాహెబు అనే ఆయన వశానయిచ్చి మహమ్మదు బందరు అనే దేశానికి పంపించెను. కొంత సైన్యమును ఆరికాటు, చెన్నపట్టం ఆ ప్రాంతములకు పోయి దోచుకుని రమ్మనిచెప్పి పంపించెను. తతిమ్మా సైన్యముతోటి మజిలీలమీదుగా తిరుణామలి దేశానికి ప్రవేశించెను.

౯౨. మహమూదు బందరుకు పోయినటువంటి సైన్యం ఆ దేశం దోచుకుని, తిరిగి బహాదరుగారి దగ్గిరికివచ్చి ప్రవేశించెను. అక్కడనుంచి ప్రయాణమై, మార్గమధ్యమందువున్న దుర్గములు, కోటలు మొదలయినవి కొట్టివేస్తున్ను, లభ్య

మైన పదార్థమును దోచుకుంటున్న ఆరికాటికివచ్చి ప్రవేశించి, అక్కడి కోటకు మోర్చాలుపెట్టి వుండగా, చెన్నపట్టణంనుంచి ఇంగ్లీషువారి తరఫున ముందర జనరల్ బేలి దొరవారున్ను, తర్వాత మండ్రో దొరవారున్ను సైన్య సహితంగా ప్రయాణమై కంచికి ప్రవేశించి.

౮౩. ఆరికాటుకు ఇంగ్లీషువారి తరపు సైన్యం జనరల్ బేలీకి సహాయంగా వస్తున్నదని, బహదరుకు తెలియగానే కొంత సైన్యముతోకూడా టీపూ సుల్తానును, ఇంగ్లీషువారిని యెదుకు తగిలి యుద్ధంచేసే నిమిత్తం ముందుగా పంపెను. టీపూ సుల్తానుకున్ను, ఇంగ్లీషువారికిన్ని ఆ దినములు యుద్ధమాయెను. అయితే ఇంగ్లీషువారి సైన్యము సుల్తానును అతిక్రమించి ముందరికి కొంతదూరం సాగి వచ్చినందున, ఆ సంగతి బహాదరుగారు విని ఆరికాటు కోటకు వుంచివున్న మోర్చాలు తీసి తన దరోబస్తు సైన్యతోటి ప్రయాణమై ఇంగ్లీషువారిమీదికి వచ్చెను. ఆ సమయంలో ఇంగ్లీషువారి సైన్యం కొంచెంగా వున్నందున, వారి మీద నాలుగుఘట్లనుంచి, బహదరుగారి సైనికులు గుండ్లుకొట్టేవరకు, యింగ్లీషు వారు మందుగుండ్లు వుంచుకొనివున్న పెట్టెలకు వారిగుండ్లు తగిలి మందు గుండ్లు అన్ని కాలిపోయినందున, ఇంగ్లీషువారు గుండ్లుకొట్టకుండా నిలిచిపోయిరి. ఆతక్షణం బహదరుగారి సైన్యం ఇంగ్లీషువారి సైన్యంమీదపడి ఛిన్నాభిన్నం చేసినందున వుభయ పక్షములలోనున్ను విశేషించి సైనికులు హతులైరి. హతశేషులయిన ఇంగ్లీషువారిసైనికులున్ను, బేలి, రంలి, ఛాంజం అనే ముగ్గురు గొప్పదొరలున్ను, శార్వరి సంవత్సరం భాద్రపద బ ౧౩ ల రోజున, బహదరుగారికి హస్తగతులయిరి.

౮౪. ఇంగ్లీషువారి సైన్యంలోవుండే తుపాకులు, ఫిరంగులు మొదలయిన ఆయుధములు బహదరుగారికి చిక్కెను. తర్వాత సదరు ముగ్గురు దొరలనున్ను బహదరు తన సముఖములోకి పిలిపించి వారికి మిక్కిలి ధైర్యంచెప్పి డేరాలు మొదలయిన సామానులుయిచ్చి మర్యాదగా వుంచెను. ఈ వర్తమానం కంచిలోవున్న మరికొందరు ఇంగ్లీషువారువిని తిరిగి చెన్నపట్టణముకు పేట దోవనువచ్చి ప్రవేశించిరి.

౮౫. ఈప్రకారం జయం కలిగినందుకు బహదరుగారు మిక్కిలి సంతోషించి తన యిలాకాలోవుండే తాలూకాలవారికిన్ని, వక్కీళ్లు మొదలయిన వారికిన్ని వుత్తరములు వ్రాయించి ఫిరంగులు కాల్చవలసినదనిన్ని, దరోబస్తు జనులకున్ను చక్కెర పంచిపెట్ట వలసినదనిన్ని వుత్తరవు చేసెను.

౮౬. బహదరుగారు సదరు ముగ్గురు దొరలనుస్ను, ౫౦౦, ౬౦౦ మంది సోల్జర్లనున్ను, మరికొందరు చిన్నదొరలనున్న సిరా, బెంగుళూరు, శ్రీరంగపట్టం మొదలయిన స్థళములలో పహరావుంచి వారికి తగుపాటి మర్యాదలు జరిగించెను.

౮౭. తిరిగి బహదరు ఆరికాటికివచ్చి మోర్చాలువుంచి షహర్ పానా హల్లా చేసి అనగా పట్టంచుట్టూవున్న గోడమీద యెక్కి లోపలికిదిగి ఆ పట్టం తీసుకుని దివాన్ అచ్చన్న పంతులను ఖైదుచేసెను. కోటలోవున్న కిల్లేదారు నజీబు ఖానుడున్న, ఇంగ్లీషు దొరనున్న, బహదరుతోటి సంధిచేసినందున వాండ్లను కోటలోనుంచి బైటికితీసి చెన్నపట్నానికి సెలవిచ్చి పంపించేటప్పుడు, బహదరుగారు వస్త్రములు, ఆభరణములు మొదలయిన బహుమానములుచేసి కోటలోవున్న సామానులు యావత్తు బెంగళూరికి పంపించెను,

౮౮. తర్వాత చంద్రగిరి, చిత్తూరు మొదలయిల దేశములకు తన సైన్యాన్ని పంపించి అక్కడ తన ఠాణాలువుంచి, మహమ్మదల్లీ ఖానుడి సహోదరుడు అబ్దుల్ వహబు ఖానుణ్ని పట్టుకుని దారాపుత్రాదులతో శ్రీరంగపట్టానికి తీసుకుని వచ్చి ఖైదులో వుంచెను.

౮౯. రాయిజీ అచ్చన్న పంతులకు ఆభరణములున్ను, బట్టలు మొదలయినవిన్ని బహుమానంచేసి ఆరికాటుకోట ఆయనవశంచేసి రాజ్యంలో పైకం వసూలుచేయమని వుత్తర్వుచేసెను. తర్వాత ఆరికాటు దేశంలోచేరిన కళికపాకం అనే గ్రామములోవుండే రైతులు మొదలయిన వాండ్లనున్ను, కసుబా ఆరికాటులోవుండే మాతుబరు వర్తకులనున్ను ౧౦ వేలమందిని శ్రీరంగపట్టానికిన్ని, గంజానికిన్ని పంపించెను. వారిలో బహుమంది జనులు భీతచిత్తులై మరణమును పొందిరి. తతిమ్మా జనులు పైన చెప్పిన స్థళములలో వర్తకం మొదలయినవి జరిగించుకుంటూవుండిరి. సదరు జనులలో కేవలం చిన్నవాండ్లుగా వుండేవారిని సున్నతుచేసి తురక మతంలో కలుపుకునిరి.

౯౦. తర్వాత కడపనుంచి మీర్ అలీ రజా ఖానుడు నాలుగు వేల గుర్రాలు, ఆరువేల బారుతోటివచ్చి లష్కరులో ప్రవేశించగానే, సదరు మీర్ అలీ రజా ఖానుణ్ణిన్ని, మహమ్మదల్లీ కుమున్దానునున్ను బేలూరుదేశం మీదికి యుద్ధానకు పంపించెను. వీరుపోయి సాజారా, గోజారా అనే కోటలకు మోర్చాలు పెట్టివుండగా చెన్నపట్టం నుంచి జనరల్‌కూటు అనేదొర సైన్య సహితంగా చెంగల్పట్టు దగ్గిరవచ్చి దిగెను.

౯౧. ఈ వర్తమానం బహదరుకు తెలియగానే, మీర్ అలీ రజాఖానుణ్ని తన తావుకు పిలుపించుకుని తానున్ను దరోబస్తు సైన్యంతో ప్రయాణమై జనరల్ కూటు దొరగారి లష్కరుకు సమీపంగా దిగిరి. అంతట ఇంగ్లీషువారి సైన్యం రాత్రికిరాత్రే ప్రయాణమై వరదాపూరు దోవను పోతూవుండగా బహదరు ఆదినమే

వారితో యుద్ధంచేసేవరకు ఇంగ్లీషువారు సముద్రపు దరినే సేనతోకూడా పోయి వేలూరు ప్రవేశించిరి. ఆ దేశం చుట్టుపట్టు వుండడానకు సవార్లు నిశ్చయించి, అక్కడ సిద్ధి హిలాలు అనే వక విచారణ కర్తనువుంచి అక్కడినుంచి చెంగల్పట్టు మైదానంలోకివచ్చి, ఆకడ మీర్ అలీ రజాఖానున్ని సైన్యంతోకూడా గుడ్లూరికి పంపించి, బహదరుగారు ప్రయాణమై తిరుచినాపల్లి దగ్గిరికి వచ్చిదిగి, తంజావూరి రాజ్యం బందోబస్తు నిమిత్తం హరిదాసు పంతులు అనే ఆయనను నిర్ణయించి అక్కడ వసూలు అయిన పైకం తీసుకునెను.

౯౨. అందుమీద తిరుచినాపల్లి నుంచి తంజావూరికి కొంత సైన్యం పోతూవున్నదని తెలిసి బహదరుగారు (చడీ సవారు) అనగా ముఖ్యంగా గుర్రపు దళాన్ని తీసుకునిపోయి తంజావూరు దగ్గిరవుండే వయ్యలి అనే యేటిదగ్గిర వారినిపట్టి దోచుకుని తిరుచినాపల్లి దగ్గిరికివచ్చి అక్కడనున్ను కొంతసైన్యంవుండగా వారిన్ని దోచుకుని అక్కడినుంచి శ్రీరంగముకుపోయి అక్కడను ఠాణావేసి తిరిగివచ్చి తన సైన్యములో దిగెను.

౯౩. అటు తర్వాత, మహమూదు బందరుకు సైన్యం సమేతు జనరల్ కూటు దొరగారు ప్రయాణమైపోయి, అక్కడినుంచి చెన్నపట్నానికి పోతున్నారని బహదరుగారువిని, మజిలీల మీదుగా మహమూదు బందరుకు ముట్టిరి. అక్కడ వుభయులకు యుద్ధం జరిగినందున ఆయుద్ధమందు బహుమంది హతులయిరి. అప్పట్లో మీర్ అలీ రజాఖానుడికి ఫిరంగీ గుండు తగిలి చచ్చెను. ముఖ్యంగా బహదరుగారి సైనికులు విశేషించి చచ్చినప్పటికిన్ని వారికి యిష్టసిద్ధి కాకపోయెను.

౯౪. అంతట ఇంగ్లీషువారి సైన్యం చెన్నపట్నానికివచ్చి ముట్టెను. బహదరుగారున్ను ప్రయాణమై ముసల్వాకా దగ్గిరవచ్చిదిగి, అక్కడినుంచి సైన్యం సమేతు కొర్లపాక అనే గ్రామం దగ్గిరికివచ్చి దిగిరి. ఇంతలో చెన్నపట్టణంనుంచి ఇంగ్లీషువారి సైన్యం వచ్చినందున వారితో యుద్ధంచేసిరి. వారు ఆదినం సాయంత్రమప్పుడు చెన్నపట్టణం తట్టుగా వెళ్లిపోయిరి. బహదరుగారి సైన్యం చోలిగరా అనే గ్రామానికివచ్చి దిగెను.

౯౫. ఇంగ్లీషువారి సైన్యంతోకూడా భోజనపదార్థములు, మందుగుండ్లు, పైకం మొదలయినవి తీసుకుని వేలూరికిపోతూ, పాళెగాడి దేశపు అడివిలోదిగి వుండెను. ఆరికాటు, కాళహస్త్రి పాళెగార్లు, బహదురుగారితో కలిసినవారయినందున వారు యీరస్తు దోచుకునే నిమిత్తం ప్రయత్నంచేసిరి. అయితే ఇంగ్లీషువారు మిక్కిలి బలవంతులయినందున తమతమ సామానులను తీసుకుని వేలూరికి ప్రవేశించిరి. పాళెగాండ్లు తమ సైన్యంతో ప్రయాణమై పోయిరి.

౯౬. బహదరుగారు డింగుమారు తకుబాడి అనే గ్రామస్తులవల్ల 30 వేల పూల వరహాలు వేషుకషు తీసుకునిరి, ఆవులకొండ దగ్గిరినుంచి ఇంగ్లీషువారు ౨ పటాలాల బారు, ఫిరంగులు మొదలయిన వాటితోకూడా వస్తూవున్నారని వాండ్లమీదికి యుద్ధానికిపోయి కొంతమందిని కొట్టెను. కొందరు పరారి అయి పోయిరి. అక్కడ వారి తావునవున్న ౨ ఫిరంగులు బహదరుగారికి చిక్కెను.

౯౭. తర్వాత దోబిగడ దగ్గిర, బహదరు దిగివుండగా ప్లవంగ సంవత్సర మాఘు మాసమునకు సరిఅయిన ౧౭౮౧ ఇంగ్లీషు సంవత్సరములో ఫ్రాంసువారి తరపునుంచి మూసా కోనే తిపిలిసున్న, వాడకేపటన్ సూపరిన్ అనే వార్లున్న, 3 వేల సోజర్లున్న, కొన్ని సామానులతోకూడా మహమూదు బందరు దగ్గిర వచ్చి దిగిరి. అందులో వాడకేపటన్ సూపరిన్ అనే ఆయన మాత్రం తిరిగి వెళ్ళిపోయెను. ఆ సైన్యం దరోబస్తు మహమూదు బందరునుంచి ప్రయాణమై పోయినందున టీపూ సుల్తాను సైన్యం సమేతు గుడ్లూరులో ప్రవేశించి అక్కడ ఠాణాలు వేసెను. గుడ్లూరు దగ్గిరవుండే తిరుపాసూరికివచ్చి దిగిరి. అటు తర్వాత ఫ్రాంసువారి వాడసర్దారుడు సూపరిన్ అనే ఆయన వాడితోకూడా గుడ్లూరి దగ్గిరికివచ్చి దిగిరి.

౯౮. అక్కడ బహదరుగారు, ఫ్రాంసు దొర దర్శనం చేసినంతలో వారు ఆభరణములు, వస్త్రములు, గడియారం మొదలయినవి యిచ్చినందున బహదరుగారు తిరిగి సదరు ఫ్రాంసు దొరకు, ఆభరణములు మొదలయినవిన్ని, లక్ష రూపాయలు నగదున్ను బహుమతి చేసెను.

౯౯. వాడమీదనుంచి వచ్చిన సదరు ఫ్రాంసుదొర వారి సైనికులకు భోజన పదార్థములు మొదలయినవి జరిగించే నిమిత్తం వకీలు విరోజీ పంతులను బహదరుగారు నిష్కర్ష చేసి వుంచినందున, వారికి కావలసిన సామానులను ముట్ట చేస్తూ వచ్చెను.

౧౦౦. ఫ్రాంసువారి తట్టునవున్న గొప్పదొర అయిన మూసా మూసి అనే ఆయన, యింకా ఆయన వెంబడివున్న సైన్యంలోని సరదార్లున్న, బహదరుగారి దర్శనంచేసుకొని తమతమ స్థలములలో ప్రవేశించిరి. తర్వాత బహదరుగారు చనిపోయినారని రాజ్యమంతటా వాడుకునిరి. అప్పట్లో బహదరుగారికి ౬౦ అరవై సంవత్సరముల వయస్సు కలిగివుండెను.

రెండవ ఆశ్వాసము ముగిసెను.

హైదరు చరిత్ర

మూడవ ఆశ్వాసము

★

౧. నంజరాజుతోకూడా, బహదరుగారు తిరుచినాపల్లి యుద్ధములో వుండగా, ౧౭౫౭ ఇంగ్లీషు సంవత్సరమునకు సరిఅయిన ఆంగీరస సంవత్సర మాఖ బ. ౩౮ రోజున దేవన హల్లిలో, టీపూ సుల్తాను జన్మించెను. విక్రమ సంవత్సరమునకు సరిఅయిన ౧౭౬౦ ఇంగ్లీషు సంవత్సరములో హైదరుతో నంజ రాజుగారు యుద్ధము చేసేటప్పుడు, టీపూ సుల్తానున్ను, అతని భార్య మొదల యిన వారినిన్ని తీసుకునివచ్చి కోట బైట తన గ్రామములోవుంచి బెంగుళూరికి పోయెను. తిరిగి నంజరాజుగారు హైదరు భార్యనున్ను, టీపూ సుల్తాననున్ను కోటలోనికి తీసుకునివచ్చి వుంచెను. బహదరు తిరిగి శ్రీరంగ పట్టానికివచ్చి ఖండే రాయణ్ణి పట్టుకొని, తన అధికారం బందోబస్తు చేసుకొని టీపూ సుల్తాననున్ను, తన భార్య మొదలయిన వారినిన్ని బెంగుళూరులోవుంచి బహదరు యుద్ధానికి పోయెను. నగరం దేశం తీసుకున్న తర్వాతను సుల్తానును నగరానికి పిలుపించుకుని తన కుమారుడయిన అతనికి యే విధంగా మర్యాద నడపవలసినదో, ఆ చొప్పున కొల్వాడుకాండ్లు మొదలయినవారినిన్ని విద్యచెప్పే నిమిత్తం వుపాధ్యాయులనున్ను నిష్కర్ష చేసి, కల్లికోట యుద్ధానికి వెళ్ళేటప్పుడు, అతణ్ణి తన సవారి వెంబడి వుంచుకొని, షికారు చెయ్యడం మొదలయిన విద్యలను అభ్యసింప చేస్తూవచ్చెను. అంతట శ్రీరంగ పట్టానికి వచ్చిన కొద్ది రోజులకు, యిచ్చూరు గుర్రపు సవార్లను, టీపూ సుల్తాను తయినాతీచేసి, యేవొక పనిన్ని అతనిగుండా జరిగించుకుంటూ వచ్చెను. త్రియంబక మామా అనే ఆయనగారి వల్ల అల్లరి జరిగిన తర్వాత, టీపూ సుల్తానుకు ౫౦౦ గుర్రములనుయిచ్చి, యిందుకు జాగీరుగా మళవల్లి, కోణ సూరు, కనమకిందవున్న దగ్గెరికోట, ధర్మపురి, పెన్నఅగర యీ తాలూకాలు నిష్కర్ష చేసి, యేయే దేశాలమీదికి యుద్ధానికి సైన్యము పోయినప్పటికిని, ఆ సైన్యం వెంబడి టీపూ సుల్తానుగారిని, ప్రయాణంచేసి పంపిస్తూ వచ్చెను. బహదరుగారి దినములలో, టీపూ సుల్తానువల్ల తీసుకున్న పనుల వివరం, బహదరుగారి చరిత్రలో వ్రాయడమై వున్నది.

౨. బహదరుగారు చనిపోయిన తర్వాత, టీపూ సుల్తాను అధికారం వహించి, తన సైన్యం బందోబస్తు చేసుకుని పురాతనపు సరదార్లనున్ను, నౌకర్ల

కున్న ధైర్యం కల్గచేసి రాజ్యంలోవుండే ఆమిళ్లు మొదలయినవారికి ఆజ్ఞాపత్రి కలుగ్రవాసి రాజ్యం బందోబస్తు చేసెను. ఆ సమయంలో హాజరువున్న సైన్యం యొక్క వివరం :—

౧౨,౦౦౦ తబేలా గుర్రాలు పన్నెండువేలు.
౨౦,౦౦౦ సిలేదారు గుర్రాలు ఇరువై వేలు.
౩౦,౦౦౦ బారు ముప్పయివేలు.
౧౨,౦౦౦ కర్నాటకపు ప్యాదాలు పన్నెండువేలు.
౫,౦౦౦ కామాటీలు అయిదువేలు.
౭౯,౦౦౦ డెబ్భైతొమ్మిది వేలు.

ఇదిగాక, ఫిరంగులు మొదలయినవిన్ని హాజరువుండెను.

3. ఫ్రాంసుదొర మూసాలాలిన్ని, సూఫై అనే ఆయనయును, 3 వేల సోజర్లతోనున్ను, ౫, ౬ వేల కాఫిరీలతోనున్ను బందరుకువచ్చి దిగివుండగా, ఆ దొరతో టీపూ సుల్తాను సంధి జరిగించి, అయిదు వందల సోజర్లు, వక దొర సమేతు తన లష్కరుకు పిలుచుకుని, ఇంగ్లీషువారితో యుద్ధం చేయ్యవలెనని యుండగా,

౪. ఇంగ్లీషువారి సైన్యం వందవాసితట్టు వచ్చియుండెను. ఫ్రాంసువారి సహాయం విశేషించి కలిగివున్నది గనుక, యిప్పట్లో యుద్ధం చెయ్యడం యుక్తం కాదని ఇంగ్లీషువారు తిరిగి చెన్నపట్టానికి పోయిరి. సుల్తాను తన సైన్యంతోకూడా వందవాసికివచ్చి చేరెను.

౫. నగరములో శేఖు హయాజు అనే అతణ్ణి పూర్వం బహాదరుగారు, విచారణకర్తనుగా యేర్పరచి వుండెను. ఇతను పూర్వం నాయిమారు దేశస్తులను, తురకలలో కలుపుకున్నవారిలో వకడు. ఇతను మిక్కిలి బుద్ధిమంతుడని గ్రహించి, దుర్గం విచారణ మొదలయిన పనులు జరించవలసినదని వుత్తర్వుచేసిన తర్వాత, నగరంలోవున్న రాజారాం అనే అధికారస్తుడు చనిపోయినందున, అతనికి బదులు సదరు హయాజును నగరం దేశపుసైన్యం, రాజ్యం, విచారణ కర్తగా యేర్పరిచి హైదరు కాలంచేసెను.

౬. ఈ వర్తమానం టీపూసుల్తాను విని, పూర్వం శేఖు హయాజుకున్న, తనకున్న ద్వేషం కలిగివున్నది గనుక, యిప్పట్లో తాను ఇంగ్లీషువారితో

సంధిచేసి, జనులు మేథీసును (General Mathews) ఎ వేల సోజర్లు, ఆరువేల బారుతోటి పిలిపించెను. ఆ దొర పయిన ప్రాసిన ప్రకారం సైన్యం తీసుకుని, హొన్నావరం తాణా వేసి కొడియాల బందరు తీసుకుని, అక్కడనుంచి నగరానికి శుభకృతు సంవత్సర, మాఘమాసముకు సరిఅయిన ఎఆఎ ఇంగ్లీషు సంవత్సరములో వచ్చి ప్రవేశించెను.

౭. హయాజీ అనే అతను నగరు విడిచినందున, నగరంలోవుండే జనులు నాలుగు దిక్కుల ఫరారి అయి, పట్టంతట్టు పోయిరి. అక్కడవున్న యేనుగులు మొదలయినవి శ్రీరంగపట్టం సరిహద్దుకువచ్చి చేరెను. హయాజు, జనరల్ గారితో కలిసి ప్రశ్నోత్తరములు జరిగించి, తన యిష్టప్రకారం బందోబస్తు చేసెను.

౮. అంతలో కొడగుదేశస్తులు రాజ్యం దోచడముకు ఆరంభించిరి. ఈ వర్తమానం సుల్తానుకు తెలియగానే ఇంగ్లీషువారితో యుద్ధం నిలుపుదల చేసి, నగరు దేశం బందోబస్తు నిమిత్తం ప్రయాణమై పోయెను. అప్పుడే ఆరికాటు రాజ్యం బందోబస్తు నిమిత్తం మీరు మొయినుద్దీను, బదరుజ్జమా ఖాను, దిలేర్ దిల్ ఖాను మొదలయిన సరదార్లు మారిషత్తు ఆరువేల బారు, ౫ వేల గుర్రపు సవార్లు, ౧౦ వేల కట్టుబడి ప్యాదాలను యిచ్చి, ఆ దేశం దివాన్ గిరికి జోగి పంతులను నిష్కర్ష చేసి, ఆరికాటు షహరుపానా విరుగకొట్టే నిమిత్తం నిశ్చయించి వారితో వుత్తర్వు చేసెను.

౯. తన సైన్యం ఫ్రాంసువారి సైన్యంతోకూడా శ్రీరంగార్ పేట ఘాటుమీదుగా బెంగుళూరికివచ్చి, అక్కడనుంచి కొలారుకువచ్చి చేరెను. తదనంతరం బహదరుగారి (గుమ్మటం) అనగా శవము వుంచివుండే పెట్టెను శ్రీరంగపట్టానికి పంపించి నలుభై వేల పూలవరహాలు ధర్మం చెయ్యవలసినదని వుత్తర్వు చేసెను. మరిన్ని తన సవారుతోకూడావున్న కొంత సైన్యాన్ని లుత్ఫ్ అలీబేగు వెంబడియిచ్చి కొంత నగరానికిన్ని కొంత కొడగు దేశానికిన్ని పంపించెను. తనకు ముందు నడిచే సైన్యానికి మార్గములో నడవడముకు ప్రయాస అయినందున ఆ సైన్యాన్ని ఎ తుకిడీలుచేసి కారదుర్గం దోవను కొంతానున్ను, అనంతపురం దోవను కొంతానున్ను పంపించి, తానున్ను నగరానికి ప్రవేసించెను.

౧౦. నగరంలోవున్న ఇంగ్లీషువారి సైన్యం ఘాటుమీద బందోబస్తుగావుండెను; గనుక, వారితో ౧, ఎ దినములు యుద్ధంచేసి నాలుగుతట్లనుంచి దొమ్మి చేసేవరకు సుల్తానుగారికి శోభకృతు సంవత్సర చైత్రమాసములో సదరు నగరం దేశం హస్తగతమాయెను. హయాజు అనే అతను, సుల్తాను వచ్చే వర్తమానం,

వారు అక్కడ చేరడముకు యెనిమిది దినములకు ముందుగానే విని కుందాపురం దగ్గిర వాడయెక్కి గోవా దేశానికి పోయెను.

౧౧. నగరం హల్లాకాగానే (అనగా దొమ్మి జరిగిన తర్వాత), దరోబస్తు ఇంగ్లీషువారి సైన్యం ఆ కోటలోవున్న వొక గొప్ప భవంతిలోవుండి ౫, ౬ దినములు యుద్ధంచేసి కడకు దీనులై సంధిచెయ్యడముకు తగిన మనుష్యులను పంపించినందున, సుల్తానుగారు సమ్మతించి సదరు జనులను కోటలోనుంచి బైటికితీసి వారి తాలూకాకు ఆయుధములు మొదలయినవి తీసుకొని సర్కారులో దాఖలుచేసుకొని వారిని వట్టిచేతులతో బైటికి పంపించెను.

౧౨. ౧౦౦౦ వెయ్యిమంది సీమదొరలను దుర్గం, కొప్పళం,గుత్తి మొదలయిన స్థళములకు చేతులకు సంకెళ్లువేసి పంపించి మేత్యూసు అనే దొరను మిక్కిలి నిర్బంధమైన కైదుతో శ్రీరంగపట్టానికి పంపించి, మరిన్ని ౨౦ మంది చిన్న దొరలను కపాలదుర్గానికి పంపించినందున, ఆ జనులు అక్కడనే హతులయిరి. మేత్యూసు అనేదొర శ్రీరంగపట్టములోనే చనిపోయెను.

౧౩. నగరం కోట స్వాధీనపర్చుకున్న తర్వాత, బారు జవాన్లను కొలువు వుంచి శోభకృతు సంవత్సర వైశాఖ శుద్ధ 3 ల రోజున సుల్తాను సింహాసనంమీద కూర్చుండి నజర్లు మొదలయినవి తీసుకుని మిక్కిలి సంతోషించెను.

౧౪. కొడియాలదేశపు కోటలో ౫౦౦ మంది దొరలున్న వెయ్యి బారున్న తాణా బందోబస్తు చేసుకుని వున్నందున, సూల్తాను హుసేను అల్లీ ఖానుడి మారిషత్తు కొంత సైన్యాన్నియిచ్చి కోట ముట్టడివేసే నిమిత్తం పంపించెను. అప్పట్లో కోట తమ స్వాధీనంకావడం మిక్కిలి కష్టంగా వున్నదని తెలుసుకుని తాను ఖుద్దున ఘాటుదిగి కొడియాలదేశానికి ప్రవేశించెను.

౧౫. ఇట్లావుండగా పులిచేరిదొర మూసామూసి అనే ఆయన సైన్యంతో కూడా వుండగా, ఇంగ్లీషువారి సైన్యం చెన్నపట్టంనుంచి వాండ్లను శిక్షించే నిమిత్తం అక్కడికి పోయి దిగెను. సుల్తానుగారి సైన్యంలో వుండే సరదారుడు సయ్యదు సాహెబు అనే ఆయనను కనమకింద తనతోకూడా వుండడముకు సుల్తాను పిలుపించుకొని వుండెను. వారిని సదరు మూసామూసిగారు తనకు సహాయ నిమిత్తం పిలుపించుకొనెను.

౧౬. సుల్తానువారు ఇంగ్లీషువారితో సంధి జరిగించే నిమిత్తం చెన్నపట్టానికి అప్పాజీరాం శ్రినివాసరావు అనే వారిని పంపించి వుండిరి; గనుక వారు

ప్రశ్నోత్తరములు జరిగిస్తూ వుండగా, పులిచేరికి ఇంగ్లీషువారి సైన్యంపోయి 3, 4 పర్యాయములు బలమైన యుద్ధం జరిగించినందున, వుభయ పక్షములలో నున్న విస్తరించి జనులు హతులైరి. ఇంతలో సీమనుంచి వుభయులకున్న యుద్ధం చేయవలసిన అగత్యంలేదనిన్ని సంధి జరిగించిరి. ఆ సంధిజరిగే సమయములో ఫ్రెంచివారు సుల్తానుగారితో మీరే సంధి జరిగించవలసినననిన్ని, కోట మీ స్వాధీనంలో వున్నదనిన్ని చెప్పినందున, ఆ సంగతి ఆలోచించి అందుమీదట ప్రశ్నోత్తరములు జరిగించిరి. ఇంగ్లీషువారున్ను సుల్తానుగారి దగ్గిరికి ప్రశ్నోత్తరములు జరిగే నిమిత్తం టయిలరు దొరనున్ను యిద్దరు వకీళ్ళనున్ను పంపించిరి.

౧౭. అంతట పులిచేరికిపోయిరి. అయితే సుల్తాను తరఫునుంచి ఫ్రెంచివారికి సహాయం నిమిత్తం వచ్చిన సర్దారుడికి, ఫ్రెంచివారు ఆభరణములు వస్త్రములు మొదలయినవి యిచ్చి, ఇంగ్లీషువారికిన్ని తమకున్ను సంధి జరిగినది గనుక మీరు మీ సరిహద్దుకు పోవలసినదని చెప్పినందున అయన తన సరిహద్దుకుపోయెను.

౧౮. పూర్వం బహదరుగారి దినములలో టప్పాలుపని చూచే శామయ్య అనే ఆయన మిక్కిలి ప్రతిష్ఠికుడుగా వుండెను. ఆయిన సుల్తానుగారితోకూడా కొడియాలదేశంలో వుండగా అతని అన్న రంగయ్య అనే ఆయన శ్రీరంగపట్ణములో మామిలియ్యతు పనులు స్వంతముగా చూస్తూవుండెను. ఆటప్పాలు పనులుచూచే సదరు రంగయ్య ఇంగ్లీషువారితో ఫితూరి సవాలు జవాబులు జరిగించినాడని తప్పిదం నిశ్చయించి, శ్రీరంగపట్ణపు కిల్లేదారిలోవుండే సయిదు మహమ్మదు అనే ఆయన సదరు రంగయ్యనున్ను అతని యిలాకా ౧౦౦, ౨౦౦ మంది జనులనున్ను ఖయిదుచేసి, కట్టుబడి జవాన్లు ౧౦, ౫ మంది ఆయనలో షరీకు అయివున్నారని కొందరిని తూకునతీయించి కొందరిని యేనుగకాలికి కట్టించి ఈసంగతి కొడియాలులో వుండే సుల్తానుగారికి వ్రాసి పంపించినందున సుల్తానుగారు తనతోకూడావున్న శామయ్యను సఖ్తు ఖయిదుచేసి మిక్కిలి తొందర జరిగించి సంకెళ్లతోకూడా శ్రీరంగపట్ణానికి పంపించెను. గనుక అతణ్ణి పంజరములో ఖయిదుచేసి వుంచిరి.

౧౯. మరికొన్ని దినములకు తర్వాత కొందరిని చంపివేసిరి. కొంత మంది దైవవశాత్తు మృతి బొందిరి. తతిమ్మా కొందరిని ౫, ౬ సంవత్సరములు ఖయిదులోవుంచి విడిచిపెట్టిరి. మరిన్ని యీ ఖయిదులోవుంచిన వారియొక్క భార్యలు మొదలయినవారిని సుల్తానుగారి అంతఃపురంలోకి పంపించి అక్కడనే వుంచిరి. ఈసంగతి శోభకృతు సంవత్సరం శ్రావణమాసములో సుల్తానుగారు కొడియాలులో వుండగా శ్రీరంగపట్ణంలో జరిగింది.

౨౧. సుల్తానుగారు కొడియాలు దేశానికిపోయి అక్కడవున్న చర్కల్ వినాయకుడి దేవళములో బసచేసివుండగా రాత్రివేళ సదరు విష్ణ్వీశ్వరుడు యేనుగు రూపంతో సుల్తానుగారి స్వప్నమందు కనుపడి ఆయనగారికి మిక్కిలి తొందర కల్గచేసినందున, తక్షణం సుల్తానుగారులేచి హొన్నవరానికి వచ్చిదిగి యీ దేవుడు మిక్కిలి సత్యవంతుడని యెంచి ఆయనకు 300 వరహాలు జాగీరు యిచ్చెను.

౨౨. అక్కడ కోట ముట్టడివేసి ప్రతిదినమున్ను యుద్ధంచేస్తూ వుండెను. వర్షాకాలం సంభవించినందున దరోబస్తు గుర్రపు సవార్లను కనుమమీదవున్న శ్రీరంగపట్టం సరిహద్దుకు పంపెను. ముఖ్యంగా కాల్బలమును మాత్రం తనతోకూడా వుంచుకొని నాలుగుతట్లా మోర్చాలువుంచి కోటమీద ఫిరంగులతో కొట్టినందున, కోట భూమికి చదురంగా ఆయెను. ఈ ప్రకారం యుద్ధం జరుగుతూ వుండగా,

౨౩. వెంబడివున్న ఫ్రాంసువారు, ఇంగ్లీషువారికిన్ని మాకున్ను సలహా అయినది గనుక, ఇంగ్లీషువారితో మేము యుద్ధముచేసేది లేదనిన్ని మాయొక్క పై బందరు మీదుగా పులిచేరికి పోతామని అన్నందున, సుల్తానుగారు అంగీకరించక పోయినప్పటికిన్ని వారు నిలువకుండా వారి దేశమునకు వెళ్ళిపోయిరి; గనుక సుల్తానున్ను యుద్ధమునకు నియమించివున్న మొర్చాలను విడిచిపెట్టి వెళ్ళిపోయెను.

౨౪. బహదరుగారి దినములలో కొడియాల దేశానికి మాజీకిల్లే దారుడుగా వున్నవాణ్ణి సుల్తాను పిలిపించి నీవు కోట యెందునిమిత్తం ఇంగ్లీషువారి స్వాధీనం చేసినావని అడిగి, అతనియందు తప్పితం నిశ్చయించి తూకునవేయించ వలసినదని వుత్తర్వు చేసినందున, తూకువేసే నిమిత్తం తీసుకొనిపోతూ వుండగా మహమ్మదల్లీ కుముందానున్ను, అతనితోకూడావున్న సిబ్బంది జనులున్ను సదరు మాజీకిల్లేదారుడికి అడ్డంపోయి అతణ్ణి విడపించుకొని సైన్యం బయట యుద్ధ సన్నద్ధులై నిలిచిరి. ఈ వర్తమానం విని సుల్తాను ౪౦౦, ౫౦౦ మంది జవాన్లను పంపించి సదరు కుముందాను మొదలయినవారిని ముట్టడి వెయ్యనలసినదని ఆజ్ఞాపించినందున, అదేప్రకారం జరిగినంతలో కొందరు జవాన్లు పరారి అయిరి. కొందరు నిలిచినందున వారిలో ౧౦౦ మందిని యేనుగ కాలికి కట్టించిన్ని, ఫిరంగుల నోటికి అడ్డంగావుంచిన్ని చంపించెను. సదరు కిల్లేదారుణ్ణి తూకునవేయించెను. ఆ కుముందానును కత్తితో నరికివేసెను. ఈ ప్రకారం జరిగించి నందున సుల్తానుయొక్క దరోబస్తు సైన్యమున్ను భీతచిత్తులయిరి. సదరు కుముందాను యొక్క భార్యను తుర్క కులములో చేర్చుకొనిరి.

౩౫. కొడియాలుదేశపు కోటను గురించి యుద్ధంచేస్తూ వుండగానే, చెన్నపట్టణంనుంచి పంపించిన వకీలు కొడియాలను ప్రవేశించినంతలో, కోటను గురించిన యుద్ధం నిలిచిపోయెను. అంతట వకీలుద్వారా సంధి జరిగించినది యేలా గంటే, సుల్తానుగారి సైన్యములోవున్న జనులు ఇంగ్లీషువారికి చెయ్యిచిక్కవున్న వారిలో గతించిపోయినవారు పోగా జీవించివున్నవారిని ఇంగ్లీషువారు విడిచిపెట్టే లాగుననున్న, అదేప్రకారం ఇంగ్లీషువారి సైన్యాలోవున్న జనులను సుల్తాను గారికి హస్తగతులయిన వారిలో హతశేషులయిన వారిని సుల్తానుగారు విడి పించేటట్టున్న కరారుచేసి కొడియాలలోవున్న సామానులను వాడమీద రవానా చేసి అక్కడవుండే సరదారుడికి ఆభరణములు బట్టలు మొదలయినవి యిచ్చి వారికి సహాయంగా తనతోకూడావున్న మాతుబరు జనులనుకూర్చి వేలూరికి పంపించెను. మరిన్ని కొడియాలదేశంలో పూర్వంనుంచి రయితాంగంగావుండే ఇంగ్లీషువారి కులస్తులు స్త్రీలు, పురుషులు పిల్లలు మొదలయిన 30, 40 వేల మందిని ఖయిదుచేసి తుర్కమతములో కలుపుకునే నిమిత్తం శ్రీరంగపట్టముకు పంపించెను.

౩౬. తర్వాత సుల్తాను కడతలి కనమయెక్కి వస్తూవుండగా ఆ కనమ మీదవున్న వక కొండనుచూచి దానిమీద కోట కట్టవలెనని నిశ్చయించి ఆకొండకు పూర్వంనుంచి వున్న రసనకల్ అనేపేరును తోసివేసి జమాలాబాదు అనే పేరుపెట్టి కోటనున్న, పట్టమున్న కట్టే నిమిత్తం నిష్కర్షచేసి కిల్లేదారుణ్ణి యేర్పరిచెను. మరికొన్ని దినములకు ఆ స్థళం ఆ ప్రకారమే అయినందున అక్కడినుంచి ప్రయాణమై అయిగూరు దోవతో కొంత సైన్యమునున్న, తనతోకూడా కొంత సైన్యమును తీసుకొనిపోయి వుభయ సైన్యములతో కలుసుకొని, ఆ అయిగూరు తీసుకొని దానికి మంజరాబాద్ అని పేరుపెట్టి వకకోట కట్టమని వుత్తర్వుచేసి అక్కడనుంచి తాను పెరియపట్టానికి వచ్చెను.

౩౭. కొడగు రాజ్యం యావత్తు పుత్తేనాయకు అనేవాడు తీసుకున్న సంగతివిని అక్కడవున్న సైనికుల తాలూకు జనులనేమి బాజారు తాలూకు జనుల నేమి విడిచిపెట్టి, తాను పెరియపట్టంమీదుగా బలేనాడు దోవతో కొడగిర కావేరి నది ఘాటుదగ్గిర దిగి అక్కడ యుద్ధము చేసెను. కొడగుదేశపు రాజు పుత్తే నాయకుడు పారిపోయిన సంగతి తెలియగానే, కాతంతూరు నాడు మార్గమున మడికేరాకున్న, అక్కడనుంచి బేదనాడుకున్న పోయి, అక్కడ సదరు పుత్తే నాయకుడికి యిల్లు వాకిలి వున్నదని తెలిసి, ఆ యింట్లోకిపోయి దానికి నిప్పు అంటించినందున యిల్లుఅంతా తగులుకునిపోయెను. అక్కడినుంచి తోనూరు ఘాటు

మీదుగావచ్చి అక్కడ కర్రలతో కట్టియున్న కోటలో సదరు పుత్తేనాయకుడు వున్నాడని తెలిసి అక్కడికిపోయి అతనితో పగటిలో యుద్ధము చేసినందున అతనున్ను, అతని కుమారుడున్ను ఆరాత్రి పరారి అయిపోయిరి. అంతట ఆ కర్రలతో కట్టివున్న కోట కాల్చి, జయినుల్ ఆబ్దీను మారీఫత్తు కొంత సైన్యంయిచ్చి అక్కడినుంచి పెరియాపట్టం మార్గానపోయి, పాలహల్లి దగ్గిరదిగి గుర్రములకు దాణా, పానీ దొరికే నిమిత్తం సవార్లతోకూడా గ్రామాలమీదికి పంపించెను.

౨౮. మక్కా దేశానికి ప్రభువైన రాంచేపం పాదుషహాగారి తాపుకు గులామల్లి ఖాను, లుత్ఫే ఆలీబేగు, షహనూరుల్లా అనే యీముగ్గురి మారీఫత్తు మూడు లక్షల రూపాయలున్ను కొన్ని ఆభరణములు వస్త్రములు మొదలయినవి యిచ్చి క్రోధి సంవత్సరమునకు సరిఅయిన ౧౭౮౨ ఇంగ్లీషు సంవత్సరములో కొడకునుంచి మక్కాకుపోయి సదరు పాదుషాగారితో తన తరపున ప్రశ్నోత్తరములు జరిగించి పైకం మొదలయిన వస్తువులను వారికి ముట్టచెయ్యి వలసినదని సదరు ముగ్గురునిన్ని కొడియాల దగ్గిర వాడమీద ప్రయాణంచేసి పంపించెను. తదనంతరం క్రోధి సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ౫ శుక్రవారంనాడు సుల్తానుగారు శ్రీరంగపట్టానికివచ్చి ప్రవేశించిరి.

౨౯. అటు తర్వాత క్రోధి సంవత్సర శ్రావణమాసములో పూర్వం సుల్తానుగారు దిండిగల్లునుంచి ఢిల్లీకి పంపించిన బాలుముకుందదాసు సాహుకారు అనే ఆయన ఢిల్లీ దేశపు బాదుషహాగారి ఆజ్ఞా పత్రికనున్ను, సుల్తానుగారు కూర్చునేటందుకు సింహాసనమున్ను, మహిమరాతబ్ అనే బిరుదులున్ను, పాలకిన్ని, ఖిల్లతులు మొదలయినవిన్ని తీసుకుని వచ్చినందున వాటిని నగారా నౌబతు మొదలయిన వాయిద్య విశేషములతోకూడా సుల్తానుగారి నగరికి తీసుకునిపోయి దాఖలు చేసుకుని, వేడుకార్ధం ఫిరంగులు కాల్చవలసినదని వుత్తర్వు చేసిరి.

30. సుల్తానుగారు రాజ్యం బందోబస్తుచేసి, బ్రాహ్మణులు మొదలయిన వారికి కలిగివుండే శ్రోత్రియ వృత్తులను జప్తుచేసి యావృత్తులు న్యాయమైనవో కావో, వాటిని విచారణచేసే నిమిత్తం సదారతు కచ్చేరీ అని వక సభను యేర్పరచి సదరు సభవారు అగ్రహార వృత్తులు మొదలయినవి వాటిని గురించి విచారణ చేసి హక్కుదార్ల స్వాధీనం చేయవలసినవని వుత్తర్వు చేసినందున, ఆసభవారు కొన్ని భటవృత్తి అగ్రహారములు విడిపించిరి. మరికొన్నిటికి సదరు కచ్చేరీవారి తాత్పర్య ప్రకారం సనదులు మొదలయినవి వ్రాసి తాలూకాలోకి పంపించిరి. పూర్వంనుంచి సైన్యంలోవున్న సర్దార్లనున్ను, ముతసద్దీలనున్ను బరతరపుచేసి వారికి బదులు సరదార్లనున్ను, ముతసద్దీలనున్ను వుంచిరి.

36. విశ్వావసు సంవత్సరంలో రఁగి దినములు రాజ్యంమీదికిపోయి బెంగుళూరు, దేవనహళ్ళి, చినబాళాపురం మొదలయిన తాలూకాలు చూచి తిరిగి బెంగుళూరికివచ్చి కొడగుదేశపువారు షరారతు చేస్తున్నారనివిని, యకాయకీన కొడగుకుపోయి అయిగూరు ఘాటులోవున్న స్త్రీలు, పురుషులు, పిల్లకాయలు మొదలయిన వారిని పట్టుకుని శ్రీరంగపట్టానికి పంపించే సమయంలో రాంటీ అనే ఆయన పరారి అయిపోయినందున ఆయనకు కౌలుయిచ్చి పిలుపించి సున్నతుచేసి అతనికి అసదులాయి కచ్చిరి రిసాలుదారి పనియిచ్చెను. కొడగు తాలూకాలో దొరికిన ఆడవాండ్లు మొగవాండ్లను ౫౦౦ మందిని తురకలలో కలిపి శ్రీరంగపట్టం, బెంగుళూరు, చిత్రదుర్గం, హొసూకోట, కొల్లారు, నందిదుర్గం మొదలయిన దేశాలకు పంపించిరి.

3౨. క్రోధి సంవత్సరములో రాజా శామరాజవడియరుగారికి పెండ్లి చేసి, తన కుమారుడికి ఖతనాచేసెను (అనగా శిశ్నంకొన చర్మంకోసి వెయ్యుట).

33. బురహానుద్దీను నున్ను, సోణూరి కాపురస్తుడు మీర్ కొమరద్దీను నున్ను కొంత సైన్యంతోకూడా నరగుందుకు పంపించెను. వారు అక్కడికి పోయి ఆకోట తీసుకుని, అక్కడ వున్న కాళప్ప అనే సర్దారున్నిన్ని అతని దారా పుత్రాదులనున్ను ఖైదుచేసి శ్రీరంగపట్నముకు తీసుకుని వచ్చి అక్కడ ఖైదులో వుంచెను. సదరు కాళప్పను కబాలదుర్గముకు తీసుకుని పోయి అక్కడ చంపి, అతని కొమార్తెను సుల్తానుగారి అంతఃపురములో చేర్చిరి. సదరు కాళప్ప మీర్జి పరశురాం బావు గారికి వియ్యంకుడు కావలెను.

3౪. విశ్వావసు సంవత్సర ఫాల్గుణ మాసములో ఆదవాని, సోణూరు, బంకాపురం మొదలయిన దేశములమీదికి యుద్ధానికి వెళ్లినాయకు సింగయ్య అనే అతణ్ని పేషవావారి దగ్గిరికిన్ని, ముద్దోజీభోసలా దగ్గిరికిన్ని వకాలతుగిరి నిమిత్తం పంపించిరి.

3౫. ఆ సమయములో హాజరువున్న సైన్యంయొక్క తపిసీలు :—

౫౦,౦౦౦ బారు యాబై వేలు.
౧౦,౦౦౦ అసదులాయి పదివేలు.
౨౦,౦౦౦ సిలేదారు గుర్రాలు యిరువై వేలు.
౧౦,౦౦౦ తబేలా గుర్రాలు పదివేలు.
౨౦,౦౦౦ హపాం ప్యాదాలు యిరువై వేలు.

౧,౧౦,౦౦౦ లక్ష పదివేల సైన్యమున్ను ౪౦, ౫౦ ఫిరంగులున్ను వుండెను. ఇవి తీసుకుని ఆదవానికి పోతూవుండగా,

౩౬. ఖిదమతుగారు దఫేదారు మహమ్మదు వుసుమాన్, పీలుఖానా బక్షి యిందాదు అల్లీఖాను, మహమ్మదు పరవరష్ మొదలైన వారిగుండా ఫ్రాంసు వారి సీమకు వుత్తరములు వ్రాయించి ఆభరణములు మొదలైన ఖిల్లతులు యిచ్చి పంపించెను.

౩౭. తర్వాత ఆదవానికి పోయి ఆ దేశం ముట్టడివేసి దొమ్మిచేసినప్పుడు ౫౦౦ మంది హతమయిరి. అక్కడ వుండేటప్పుడు పేషువావారి తరఫునుంచి హరి పంతుషట్కా అరవైవేల గుర్రాలతోనున్ను మొగల్ వారి తరఫునుంచి తసవ్వరుజంగు అనే ఆయనానున్న వచ్చినందున సుల్తానుగారు మోర్చావిడిచిపెట్టి ౨ పరుగుల దూరములో వచ్చి దిగిరి. ఆ సమయములో కోటలోవున్న బసాలతు జంగుగారి కొమారుడు మొహబ్బతు జంగు దారాపుత్రాదులతోకూడా హైదరాబాదుకు వచ్చి ప్రవేశించెను.

౩౮. తర్వాత ఆదవానికోట ఖాలీ అయినదని సుల్తానుగారు విని కోటలోకి పోయి ఫిరంగులు మొదలైనవి తీసుకుని విశ్వావసు సంవత్సరములో బాదూషాహా అనే పేరు పెట్టుకుని, అటు తర్వాత కుతుబుద్దీనుకు కుతుబుల్ ముల్కు బహాదరు అనే పేరు యిచ్చి కొంత సైన్యంకూడా యిచ్చి ఆదవానిలో వుంచి అక్కడినుంచి లేచి సావణూరికి వచ్చేటప్పుడు సైన్యం సమేతు గదగనాతులో దిగి వుండగా పేషువావారి సైన్యంతోటి తుంగభద్రా యేటిమీద యుద్ధమాయెను. అంతట పేషువావారు వెనక్కుపోయిరి.

౩౯. అక్కడినుంచి సావణూరికి పోయినంతలో అక్కడ వున్న ఖానం ఖానుడి కొమారుడు మొదలైనవాను పరారి అయిపోయిన తర్వాత, సావణూరు కాణావేసి పూర్వం అక్కడ వున్న వారి తాలూకు సామానులు కొల్లపెట్టిరి. అక్కడ దశరాదినము రాత్రి యుద్ధం చెయ్యవలెనని వుండగా, ఆ ప్రకారం చెయ్యడమునకు సందర్భించనందుననునున్ను యింతలో తెల్లవార వచ్చినందునున్ను ఆ ప్రకారం జరుగక క్రమ ప్రకారమే యుద్ధమైనందున పేషవావారు నిలువ లేక కపోతగుంట దగ్గిరికి పోయి దిగిరి. అంతట సుల్తానుగారు మాకున్ను మీకున్ను యుద్ధం అగత్యం లేదని చెప్పి పంపించిరి.

౪౦. అటు తర్వాత కరారుకు తప్పి రాత్రిపూట యుద్ధం చేసి మొగల్ వారి సైన్యములోనుంచి ఐదువందల గుర్రములనున్ను, కొన్ని డేరాలు సామానులు

మొదలైన వాటినిన్ని దోచుకుని వచ్చిరి. మరిన్ని బహాదరుబండకు మోర్చాలు వుంచి దొమ్మిచేసి కోట తీసుకునిరి. కోటమీద వున్న పేషువావారి తరపు అరబు వాండ్లు తమ ఆయుధాలు మొదలైనవి తీసుకుని పోయిరి. ఆ స్థళంలో వుండే ప్రాదాలయొక్క సర్దారును హనుమంతునాయకుడు అనే వాణ్ని పట్టుకొని కాలు కోసి వేసిరి.

౪౧. అటు తర్వాత గజేంద్రగడ ఆ ప్రాంతములలో పేషువావారి సైన్యం దిగి వుండగా వారితో సంధి చెయ్యడముకు అలీ రజా బద రుజ్జమా ఖాను మొదలైన వారిని పంపించినందున వీరు పోయి హోళ్ళరు మారిషత్తు ౬౦ లక్షల రూపాయలకు పేషుకషు నిశ్చయించి సంధిచేసి వచ్చిరి. గనుక ఆ రూపాయలలో సషుం రూపాయలు మరి వకరిమీద పరిభార్లాచేసి యిచ్చెను. తర్వాత అక్కడి నుంచి ప్రయాణమై చిత్రదుర్గం పాళెగాడు వుండే దుర్గంమీదుగా వస్తూ నాటుగెర బొప్పనహళ్లి ఆ ప్రాంతముల దిగిరి.

౪౨. తర్వాత ప్లవంగ సంవత్సరములో హరపనహళ్లి, రాయదుర్గం, హవసూరు మొదలైన పాళెగాండ్లకున్ను వారివారి సైన్యం సమేతు చుట్టూరు పహారావుంచి వారి స్థళాలకు పంపించెను. సదరు హరపనహళ్లి, రాయదుర్గం, హవసూరు ఈ మూడున్ను ణాణావేసి అక్కడ వున్న ఆభరణములు సామానులు మొదలైనవి అన్నిదోచుకుని హరపనహళ్లి పాళెగాణ్ని కబాలదుర్గానికి పంపించి అక్కడ చంపివేసిరి. రాయదుర్గం, హవసూరువాండ్లను కొంతమందిని బెంగుళూరి కిన్ని కొంతమందిని కబాలదుర్గానికిన్ని పంపించి, ఈ ముగ్గురి పాళెగాండ్ల భార్యలు మొదలైనవారిని శ్రీరంగపట్నముకు పంపించి అక్కడనే బందిఖానాలో ఖైదుచేసి వుంచిరి.

౪౩. చిస్తియారు ఖాను, పూర్ణయ్య, నాయకు సింగయ్య వీర్లు వెంబడి కొంతబారు ఇచ్చి రాయదుర్గానికిన్ని, హైదరాబాదు కాపురస్థుడు సైదు మహమ్మదుఖాన్, కృష్ణప్పనాయకు, గోవిందరావు వీర్లను హరపనహళ్లికిన్ని - ఈ రెండు సంస్థానములకున్ను వీర్లను పంపించి వీర్లయొక్క ఇండ్లన్ను దళ్వాయీలు మొదలైన వారి ఇండ్లన్ను దోచుకునిరి. కెంచెనగుడ్డ తాల్లూకా రైతులును కొందరిని శ్రీరంగపట్నానికి పంపించి వాండ్లను తురక్కమతములో కలుపుకొనిరి. అటు తర్వాత అక్కడినుంచి ప్రయాణమై చిత్రదుర్గం, హరపనహళ్లి, రాయదుర్గములమీదుగా ప్లవంగ సంవత్సర శ్రావణ బ ౭ ల రోజున శ్రీరంగపట్నానికి ప్రవేశించెను.

౪౪. అంతట పూర్వం అక్కడ వున్న ఖజానాదేవిడీలు మొదలైన వాటినిన్ని మైసూరిలో వుండే పురాతనపు కోటనున్ను పడకొట్టించి కొత్తగా నజర్ బహార్ అనే పేరుపెట్టి కట్టించి, మాదిరి వ్రాసిఇచ్చి సైన్యం కవాయితు చేయించే హోదాలవారికి బదులు పేర్లు పెట్టి, రాజ్యం మూవత్తు గా తుకిడీలు చేసి ఈపనులు జరిగిస్తు వుండెను.

౪౫. ప్లవంగ సంవత్సర ఫాల్గుణ శు 3 సోమవారం కల్లికోట యుద్ధానికి వెళ్లి తామరచేరి ఘాటుదిగి కల్లికోటకు ప్రవేశించెను. కోట అగాడి, చరకల్, కడతనాడా, కొచ్చి ఇంకా మరికొన్ని గొప్ప స్థలములలో వుండే నాయరులు బ్రాంహ్మలు మొదలైన వారిచేత ౨౦ లక్షుల రూపాయలమట్టుకు నజర్లు తీసుకుని, అర్షత బేగుఖాను అనేవాడికి సదరు తాల్లూకాకు పౌంజుదారి మామిలియ్యతు నిష్కర్షచేసి రాజ్యం బందోబస్తు నిమిత్తం హుసేనల్లీఖానుణ్ని సైన్యంతోకూడా వుంచెను.

౪౬. కల్లికోటలో వుండే పూర్వపుకోట బాగా వుండలేదని రామన్ తేరు దగిర కొత్తగాకోట కట్టించి ఆకోటకు పరోకి అనే పేరుపెట్టి జమాబంది అహమ్మదుఖాను అనే అతనికి కిల్లేదారి ఇచ్చెను. అంతట వర్షాకాలం ఆరంభమైనందున తాను యకాయకిన ప్రయాణమై పాలఘాటుమీదుగా కోయముత్తూరు ప్రవేశించెను.

౪౭. పూర్వం ఆదవానిదేశములో యుద్ధం జరిగే కాలమందు ఫ్రెంచివారి సీమకు పంపించి నటువంటి మహమ్మదు వున్‌మాన్ మొదలైన వాండ్లు ఫ్రెంచివారి తరఫునుంచి కాకిత పత్రాలు, ఖిల్లతులు, ఆభరణములు, ఫిరంగులు, బనాతులు, చీనా చక్కెర మొదలైన దినుసులున్ను, గడియారములు మొదలైన వాటిని చేసే పనివాండ్లనున్ను వక వైద్యుణ్ణిన్ని అంతు ౨౭ మంది జనులను తీసుకుని వచ్చిరి. ఆ వైద్యుడు సుల్తానుగారియొక్క చెయ్యిచూచి అనగా నాడి పరిక్షచేసి సుల్తానుగారితో నీకు పైత్యాధిక్యమైనదనిన్ని, అందువల్ల నీ మనస్సు స్థిమితంగా వుండకుండా చంచలిస్తూ చెడిపోతున్నదని చెప్పినందున అతని మీద కోపముచేసి తిరిగి వాడిదేశానికి వాణ్ని పంపించి తతిమ్మా జనులను అందరిని శ్రీరంగపట్టానికి పంపించెను.

౪౮. అటుతర్వాత అరషతు బేగు ఖాను అనే వాడిమీద తప్పితం ఏర్పరచి మాపిళ్లె, నాయరు మతస్తులు కలిసి సర్కారు పనులు చెరిచివేసినారని పహారాలో వుంచిరి.

౪౯. అటు తర్వాత దిండిగల్లు ఆ ప్రాంతములకు పోయి దిండిగల్లుకోట చూచి మీర్ మొయ్యా నుద్దీను అనే ఆయన ఇంటికి పోయి ఆయన ఇచ్చి నటు వంటి నజరునున్ను, రెండు ఏనుగులనున్ను, నాలుగు గుర్రాలనున్ను తీసుకుని గురువ నాయకుని పాళేనకు పోయి బాకీ వున్న పాళెగార్ల రాజ్యానికి సైన్యమును దోచుకొమ్మని చెప్పి తిరిగి దిండిగల్లు దోవను గెజ్జెలహట్టి కనమయెక్కి శ్రీరంగ పట్టానికి కీలక సంవత్సర శ్రావణ శుద్ధ ౧౩ గురువారం నాడు ప్రవేశించెను.

౫౦. ఆ సమయములో సుల్తానుగారి వెంబడి వున్న సైన్యం :—

౩౦,౦౦౦ బారు ముప్పైవేలు.
౧౦,౦౦౦ తబేలా గుర్రాలు పదివేలు.
౧౦,౦౦౦ సిలేదారు గుర్రాలు పదివేలు.
౨౦,౦౦౦ కట్టుబడి ప్యాదాలు ఇరువై వేలు.
౭౦,౦౦౦ డెబ్భైవేల బారున్ను.
౨౦ ఫిరంగులున్ను.

ఈ ప్రకారం వుండెను.

౫౧. అటు తర్వాత నాలుగు ఐదు నెలలు దర్యాదౌలతు అనే కోటలో వుండి అక్కడినుంచి తిరిగి కొన్ని దినములు తోటల్లో విహరిస్తూ వుండెను.

౫౨. తర్వాత కల్లికోటలో నాయరువారు షరారతు చేస్తూన్నారని తెలిసి, కీలక సంవత్సర పుష్యశుద్ధ ౧౩ మంగళవారం ప్రయాణమై పొయ్యేటప్పుడు కొడకుదేశపువారున్ను షరారత్తు చేస్తున్నారని తెలిసి బురహానుద్దీను నున్ను సయ్యదు హమీదునున్ను సైన్య సహితంగా పంపించి, తాను తాంమ్రచేరి కనమమీదుగా పోయి చెక్కలూరు, అహమదునగరు దగ్గిర దిగి, అక్కడ వుండే రైతులను తురుక్కమతములో చేర్చవలసినదని సెలవిచ్చి, అక్కడ సయ్యదు గప్పార్ అనే ఆయనను వుంచి అక్కడ కర్రలతో కోట కట్టించి అక్కడినుంచి ముందర శేఖు ఇమాంసి పహదారు అనే వాణ్ణి పంపించి, దేవశామన్నగారి దేవళం పడగొట్టించ మని చెప్పి ఉత్తరువు చేసెను.

౫౩. అటు తర్వాత తాను సైన్యం సమేతు తాంమ్రచేరి కనమదిగి కురమనాడుకు పోయి అక్కడ వుండే నాయరు మొదలైనవాండ్లను పట్టుకుని సున్నతుచేసి దేవళములు మొదలైనవి అన్ని పడగొట్టించి కోట అగాడి, చరకల్, కడతనాడు మొదలైన దేశముల రైతులను పట్టుకుని అక్కడ వున్న నాయరువారిని

సున్నతుచేసే నిమిత్తం ఆజ్ఞ ఇచ్చెను. మరిన్ని వీర్లను సున్నతుచేసే కాలములో చరకల్ దేశపురాజు రవివర్మ అనే ఆయనను పిలిపించి ఆయనకు వక ఏనుగను బహుమతిచేసి అతని రాజ్యం అతనికి కాయంచేసి పంపించెను.

౫౮. ఇంతలో రాజునున్ను సున్నతు చెయ్యబోతారనె సంగతి రాజుకు తెలిసినందున, అక్కడ షరారతుచేసే నాయరు వారితో కలిసి మోదుగచెట్లల్లో దాగి వున్నందున సుల్తానుగారు ౨ కుషూన్‌లు అనగా రెండు కుంపిణీల బారును పంపించి నాయరు వారినిన్ని, రాజునున్ను పట్టుకుని రావలసినదని చెప్పినందున, అదే ప్రకారం నాయరు వారిని పట్టుకుని రాజును పట్టుకొన బొయ్యేటప్పటికి ఆయన చేతులో వున్న తుపాకితో తనకు తానే కాల్చుకొని చచ్చెను. అట్లా చచ్చినప్పటికిన్ని, ఆశవమును తీసుకుని వచ్చి ముచ్చలతోకొట్టి తూకునవేసిరి. అతనితో కలిసి వున్న నలుగురు, ఐదుగురు నాయర్లనున్ను తూకునవేసి వారితోకూడా వున్న ఇద్దరు ముగ్గురు బ్రాహ్మణులను తుర్కమతములో కలుపుకునిరి.

౫౯. తర్వాత మదనకాటూరు, వలిపరంబా అనే గ్రామముల గుళ్లను పగలగొట్టించి కాజీని పిలిపించి ఆగుళ్లల్లో గోహత్యచేయించి అక్కడ వుండే పైకం, బంగారు, వెండి, పిత్తళి, రాగి మొదలైనవి అన్నీ తీసుకుని శ్రీరంగపట్టానికి పంపించి తాను కణూరు దగ్గిర వచ్చి, దిగి అలియాబీబీ అనే దాని కొమార్తెను తన కొమారుడైన కాలకు సాహేబుకు పెండ్లి ప్రధానం నిశ్చయించి అక్కడికి తలచేరి సరిహద్దు సమీపంగా వున్నదని కాదరు నవాసు ఖాను బకషినిన్ని వక జైషు కచ్చీరినిన్ని వుంచి పూర్వం సున్నతుచేసిన వారిలో నిలువ వున్న వారిని తిరిగి సున్నతుచెయ్యమని చెప్పి అక్కడనుంచి కల్లికోటమార్గమున వచ్చి కోయంబుత్తూరు ప్రవేశించెను.

౬౦. సుల్తాను ఇటువంటి కార్యములలో ప్రవేశించి వుండేటప్పుడు, హైదరాబాదు నిజామల్లీ ఖానుడి తరపునుంచి హాఫీజు ఫరీదుద్దీను ఖానుఅనే ఆయన వచ్చివుండెను. గనుక అతనితో ప్రశ్నోత్తరములు జరిపించి కుతుబనుముల్కుగారి శంగుర్రాలున్ను, అలీ రజా హర్కారా దారోగానున్ను, కుతుబుద్దీనున్ను, నాయకు సదాశివయ్య మొదలైనవార్లనున్ను హైదరాబాదుకు పంపించెను.

౬౨. సదరు ప్రాసిన హాఫీజు ఫరీదుద్దీను ఖానుడు వుండగానే సావసూరు నవాబు కొమారుడు అబ్దుల్‌ఖయిర్ ఖాను అనే సుల్తానుగారి బావమరిదిన్ని, శివమొగ్గ అనే గ్రామములో వుండే అసఫు సయ్యదు బదిరుజ్జమా ఖాను అనే ఆయనానున్ను, ఇంకా కొంతమందిన్ని కలిసి సుల్తానును కొట్టే నిమిత్తం ఫితూరిగా

సవాలు జవాబు చేస్తూవుండగా, ఈ వర్తమానం సుల్తానుగారు విని సదరు అబ్దుల్ ఖైరు ఖానున్ని శ్రీరంగపట్టములో ఖైదులోవుంచి, తతిమ్మా ఫితూరికోర్లను కపాల దుర్గములో ఖైదుచేయించి వుంచెను. అక్కడినుంచి వార్లు తప్పించుకుని పరారి అయి పోతూవుండగా శ్రీరంగపట్టం కిల్లెదారు సయ్యదు మహమ్మదుఖానుడు వాండ్లను పట్టి కొట్టి వేయించెను.

౫౮. సౌమ్య సంవత్సర ఆశ్వీజ బహుళ ద్వాదశీ రోజున లష్కరుతో కోయముత్తూరినుంచి ప్రయాణమై నిడుకోటకు పోవలెనని పోతూవుండగా ఆయన గారి వెంబడి వున్న సైన్యం :—

౨౦౦౦౦ బారు ఇరువై వేలు
౫౦౦౦ తబేలా సిలహదారు గుర్రాలు ఐదువేలు
౧౦౦౦౦ హాషాం మొదలైనవి పదివేలు
౩౫౦౦౦ ముప్పై ఐదువేల సైన్యమును
౨౦ ఫిరంగులున్ను

వుండెను. వీటితోకూడా ఆనేకల్లు మార్గమున పోయి అక్కడ ఏనుగల వేటాడి ౩౬ ఏనుగలను పట్టి అక్కడ వున్న అడవి ఎనుములు, దుప్పులు మొదలైన వాటితో వేటాడి సౌమ్య సంవత్సర కార్తికబహుళ ఏకాదశి శుక్రవారంనాడు గర్భిణితో వున్న జింకను చౌరంగుకొట్టి (అనగా నాలుగు కాళ్లుకట్టి వక దెబ్బతో కొట్టడం) పూర్ణయ్య కొడుకులు మొదలైన సరదార్లన్ను ఆ ప్రకారం కొట్టమని ఆజ్ఞ ఇచ్చినందున వారున్ను కొట్టిరి.

౫౯. అటుతర్వాత గాటిచేరి మార్గమున ప్రయాణమై త్రిశకేరుకు పోయి అక్కడ పెద్ద దేవళం వుండగా దాన్ని పడకొట్టి అక్కడ కొందరు జనులను వుంచి ఆసఖు కచ్చీరి అనే వక కచ్చీరిని నిష్కర్షచేసి ఆ స్థళంలో కోట కట్టమని వుత్తర్వు చేసి అక్కడినుంచి ప్రయాణమై కొచ్చి తాల్లూకా నిడంకోట దగ్గిరికి వచ్చి అక్కడినుంచి తలకాడు మార్కునగాం అనే ప్రదేశములకు వచ్చి చేరిరి.

౬౦. సౌమ్య సంవత్సర పుష్య శు. ౧౩ మంగళవారం నిడంకోట హల్లా చెయ్యవలెనని రాత్రికి రాత్రే ప్రయాణమై పోయి వక కొండ వుండగా ఆ మార్గమునవే పోయి కోటయెక్క లోపలికిదూకి అక్కడ వుండే జనులను వక కోసెడు దూరంమట్టుకు వెళ్లకొట్టి కోట తమ స్వాధీనంచేసుకుని, అక్కడ వున్న జనులను ౭౦౦, ౫౦౦ మందిని పట్టుకుని తీసుకుని వచ్చి నరికి వేయించెను.

౬౧. ఈ ప్రకారంగానే స్థళములు స్వాధీనంచేసుకోవలెనని పోతూవుండగా సైన్యముకు అగ్రభాగమందు జమహా బేగు సిపహాదారు అనేవాడు యుద్ధంచేస్తూ వుండగా నాయరువారు మూడు తట్లనుంచి చట్ల ఆసరాచేసుకొని సుల్తాను యిలాకా వారిని కొట్టేటప్పటికి వారి జనులకు గాయములు తగిలినందున వారందరున్న సుల్తానుగారిని విడిచిపెట్టి పారిపోయిరి. అటుతర్వాత సుల్తాను యిలాకా జనులలో కొందరు కోట పడగొట్టి కందకంలో వేస్తూవుండగా సుల్తానుగారు సాయంత్రం వేళ పాలకీ విడిచిపెట్టి ఆదోవనే దేవిడిలోకి ప్రవేశించెను. ఆ యుద్ధములో తరిబియ్యా తల్లీ ఖాన్, మహమ్మదు టీపూ అర్జుబేగీ, మహమ్మదు నుమ్మర్, ముతసద్దీ జయ మునిరావు మొదలయిన ౧౩ మంది జనులు జాడలేకుండా పోయిరి. ౨, 3 వేల జనుల పర్యంతం హతులయిరి. అందులో జయమునిరావు ముతసద్దీ మాత్రం మూడు సంవత్సరములు గడిచిన తర్వాత వచ్చి ప్రవేశించెను. తతిమ్మావారి జాడ యెక్కడా చిక్కకనే పోయెను.

౬౨. అటుతర్వాత మేత నిమిత్తం తాలూకాలమీద వుంచివున్న తన తాలూకు యావత్తు సైన్యమును పిలిపించుకొని కొడగుదేశపు యుద్ధానికి ప్రయాణమై వెళ్లెను. అక్కడచేరి సైన్యముతో నాలుగుదిక్కుల ముట్టడివేసి మోర్చాలు వుంచి సాధారణ సంవత్సర వైశాఖ శు ౧ గురువారం నాడు కోట పడగొట్టిరి. అక్కడనుంచిపోయి నిడంకోట కిల్లాదొమ్మ్రిచేసి తీసుకుని, అక్కడ యుద్ధమందు దొరికిన జనులనుకొట్టి అక్కడవుండే చిన్నవి పెద్దవి ఫిరంగులు ౨౦౦, 3౦౦ న్ను, మందుగుండు మొదలయినవిన్ని తీసుకొని కోయముత్తూరికిన్ని, శ్రీరంగపట్నానికిన్ని పంపించెను. అంతట తాను తనసైన్యంతోకూడా యెదురుగావుండి ఆ కోట పడ కొట్టించి ఆభూమి దున్నించి ఆమిదపు చెట్లు వేయించెను.

౬3. తర్వాత వల్పెనా తాలూకు కొడగలూరు కోట తీసుకునే నిమిత్తం కోటలో వుండేవారితో యుద్ధంచేస్తూవుండగా ఆకోటలోవున్న జనులు పరారి అయిపోయిన తర్వాత అక్కడవున్న సామానులున్ను జాజికాయలచెట్లు మొదలయిన వాటిని తీసుకుని శ్రీరంగపట్నముకు పంపించిరి.

౬౪. సుల్తానుగారు సైన్యంతోకూడా వస్తూవుండగా పూర్వం రోము దేశానికి పోయినవాండ్లు సాధారణ సంవత్సరములో గులామల్లిఖాను, మహమ్మదు జాఫరు మొదలయినవాండ్లు యీరాన్ దేశపు బాదుషహగారి దగ్గిరనుంచి వుత్తర మున్ను ఖిల్లతులు మొదలయినవిన్ని తీసుకుని వచ్చిరి. సుల్తానుగారు వాటిని తీసుకుని తన నౌకర్లకు వుత్తర్వు చేసినది యేమంటే, జిల్లుల్లా హుల్ మలికుల్ మన్నాన్

టీపూసుల్తాను బాదషహా గాజీ, ఖిల్లదల్లాహు ముల్కహు వ సల్తనతహు ఈప్రకారం దర్వాజాద్వారం బంధనం పయిని వ్రాయవలసినదని ఆజ్ఞాపించెను.

౬౫. అక్కడినుంచి ప్రయాణమై కోయముత్తూరు మార్గానవచ్చేటప్పుడు ఫ్రాంసువారి సర్దారు మదనేమూర్ అడుల్ రాజ్ అనే ఆయన ౧౬ తంబర్ల జవాన్లుతోనున్ను, ౧౪ సుందాలతోనున్ను కొచ్చి దగ్గిరికి వచ్చివుండి సుల్తాను నిమిత్తం తెచ్చిన ఘడియారములు, ఖిల్లతు అనగా ఆభరణములు, వస్త్రములు మొదలయిన సామానులునున్ను, వుత్తరమున్నుయిచ్చి అక్కడనే ౧౫ దినములు వుండెను. ఈసామానులు తెచ్చిన సరదారుడికి ఆభరణములున్ను, వస్త్రములు మొదలయినవి యిచ్చి, ఫ్రాంసుదేశపు రాజుకు కొన్ని ఆభరణములు మొదలయినవి ఈ సరదారుడి వశాననేయిచ్చి ఆయన వశాన ముట్ట చెయ్యవలసినదని వుత్తర్వుచేసి సదరు సర్దారుణ్ణి వాడమీద ప్రయాణంచేసి పంపించెను. మరిన్ని తాను అక్కడినుంచి ప్రయాణమై కోయముత్తూరు మార్గాన సాధారణ సంవత్సర నిజ ఆషాడ శుద్ధ ౧౩ సోమవారం నాడు శ్రీరంగపట్టణం ప్రవేశించెను.

౬౬. సుల్తానుగారి తావున అప్పుడు హాజరువున్న సైన్యం:

౪,౦౦౦ సిలేదార్ల సంమంధం, తబేలా సంమంధం గుర్రాలు నాలుగువేలు.

౧౫,౦౦౦ అహపాం ప్యాదాలు, కట్టుబడి ప్యాదాలు పదిహేనువేలు.

౧౯,౦౦౦ పందొంమ్మిదివేల సైన్యమున్ను,

౫౦ ఫిరంగులున్ను వుండెను.

మూడవ ఆశ్వాసము ముగిసెను.

హైదరు చరిత్ర

నాలుగవ ఆశ్వాసము

★

౧. కనమకింద ఇంగ్లీషువారి సైన్యంతోకూడా మేండ్రస్ అనేదొర వచ్చి నట్టు వర్తమానం తెలిసినంపున సుల్తానుగారు పొంజు సమేతు సౌమ్య సంవత్సర శ్రావణ శుద్ధ ౧౩ నాడు బైలుదేటి కనమకిందికివచ్చి కాయతు అనే గ్రామం దగ్గిర యేటికి సమీపంగా దిగివుండగా అక్కడికి ఇంగ్లీషువారి సైన్యం వచ్చినట్టువిని తాను సైన్య సహితంగాపోయి యుద్ధంచేసి తిరిగి వచ్చెను.

౨. మర్నాడు తమసైన్యం వకభాగమందున్ను, భైరు మొదలయినవి వకభాగమందున్నవుంచి సదరు భైరును యీరోడు దోవను పంపించి ముఖ్యమైన సవార్లతోటి అక్కడనేవుండిరి. అప్పట్లో ఇంగ్లీషువారి సైన్యం భవానీ గుడి దగ్గిర దిగివుండెను. గనుక వారిమీదికి తబేలా సిలేదారు మొదలయిన గుర్రాలనున్ను, గాజీ ఖాను మొదలయిన సరదార్లనున్ను పంపించి వారి సైన్యాన్ని ముట్టడి వెయ్యమని ఆజ్ఞయిచ్చెను.

౩. అటుతర్వాత ఖాసా సవారితో సత్యమంగలం దగ్గిరికివెళ్లి వారితో సలామాబాదు మార్గానపోతూవుండగా వారిని వెంబడించి యుద్ధంచేసెను. అక్కడి నుంచి ఇంగ్లీషువారు వెళ్లిరి. చేవ్రూరి మీదుగా కోయముత్తూరి దగ్గిరవుండే మేండ్రస్ దొరగారి సైన్యములో ప్రవేశించి వారియొక్క బహిరు మొదలయిన జనులను దోచుకునిరి. ఆదినం బురహా నుద్దీను చనిపోయెను.

౪. అంతట సుల్తానుగారు ధారాపురం దగ్గిర దిగిరి. అక్కడి కోటలో ఇంగ్లీషువారి తాణా సైన్య సహితంగా వున్నదని తెలిసి దాన్ని ముట్టడివేసి, ఫిరంగులతోకొట్టి హల్లాచెయ్యమని మీర్ కొమరద్దీక్ సాహెబులవారు కాలు యిచ్చి నట్టులయితే కోటలోనుంచి లేచిపోతున్నామని చెప్పినందున అదే ప్రకారం కాలు యిచ్చి, కోటలో సైదు గప్పారుగారి కుషూనును (అనగా వక కుంపిణి జనులను) తాణావుంచి, ఇంగ్లీషువారి సరదార్లు, సోల్జర్లు మొదలయినవారితో మీ సామానులు మీరు తీసుకుని మీకు అనుకూలమైన స్థానికి వెళ్లి పోవలసినదని చెప్పి, వారి తుపాకులు మొదలయిన యుద్ధపు సామానులు తీసుకుని వారిని వారియొక్క

స్వంత సామానులతోకూడా విడిచిపెట్టిరి. అక్కడ ఒక పటాలం బారును కొల్వు పెట్టి అక్కడినుంచిలేచి కొడహల్లి దగ్గిర దిగి అక్కడినుంచి పునహాకు వకాలతు నిమిత్తం అలీ రజా, శ్రీనివాసరావు, నాయకు గోవిందరావు అనే ఈ ముగ్గిరిని ప్రయాణంచేసి పంపించెను.

౫. తదనంతరం మేండ్రస్ అనే ఇంగ్లీషువారి సరదారుడు కోయముత్తూరి నుంచి వస్తున్నాడనిన్ని, కావేరీపట్టం దగ్గిరికి వక తుకడి బంగాళా జవానులు వచ్చి నారనిన్ని విని ఈ తుకిడీలను కొట్టేనిమిత్తం సుల్తానుగారు సైన్యం సహితంగా వెళ్లెను. మేండ్రస్ దొరగారి సైన్యంమీదికి కొమరుద్దీక్ ఖానుడి మారీషత్తు కొంత సైన్యాన్నియిచ్చి పంపించెను; తానున్ను కొంత సైన్యంతో కారంగాలు దగ్గిరవచ్చి దిగెను. ఆదినం ఇంగ్లీషువారి తట్టునుంచి 300 తురుపు సవార్లు తమ సైన్యం విడిచి కారంగల్ దోవను క్రోసెడు దూరమున పోతూవుండగా పెండారా గుర్రాలుపోయి ఆ తురుపువాండ్లను కొట్టినందున కొందరు చచ్చిరి. కొందరు పరారి అయిరి. ఆ సమ్మంధం సుమారు 50 గుర్రాలు మట్టుకు దొరికినందున వాటిని తీసుకుని వచ్చిరి. అటతర్వాత కావేరిపట్టం కృష్ణగిరి దగ్గిర కొండ సమీప ములోవున్న ఇంగ్లీషువారి సైన్యం వీరికి యెదురు తగిలి యుద్ధంచేసే నిమిత్తం చాలాసేవు ఆలోచన చేస్తూవుండిరి.

౬. ఇంతలో గొప్పవర్షం కురిసినందున ఆదినం వెనకకు వచ్చిరి. రెండో నాడు కోయముత్తూరి దగ్గిరవున్న మేండ్రసు దొరగారు సైన్యముతో కూడా తోపూరు కనమయెక్కి కావేరీపట్టం తుకిడీని కలుసుకునే నిమిత్తం వస్తూవున్నారని వర్తమానం తెలిసి మార్గం విడిచిపెట్టి ఆ వెంబడివుండే మార్గాన సత్యమారండ హల్లి దగ్గిరికివచ్చి దిగిరి. మేండ్రస్‌గారున్ను కావేరీపట్టం దగ్గిరవున్న తుకిడితో కలుసుకుని ధర్మపురికి వచ్చిదిగిరి.

౭. ఈ వర్తమానం టీపూ సుల్తానుగారికి చక్కగా తెలియగానె తన సైన్యమును తీసుకుని తోపూరుఘాటు దిగిపోతూవుండగా ఆదంకోటదగ్గిర సుల్తాను గారి సవారి అగ్రభాగమునందున్ను, బహిరు యావత్తు వెనకతట్టున్ను పోతూ వుండగా ధర్మపురి దగ్గిరదిగిన ఇంగ్లీషువారి సైన్యం సుల్తానుగారి వెనక రాగానే సుల్తానుగారి సైన్యపు జనులున్నవచ్చి సుల్తానుగారిని కలుసుకున్న తర్వాత పెన్నా గర దిక్కుకు పోయెను. తోపూరు ఘాటున గుండ్లతో యుద్ధము చేసిరి.

౮. అటుతర్వాత తోపూరు ఘాటు దిగి సుల్తానుగారి సైన్యం వస్తూ వుండెను. దానికి వెనుక మజలీలో ఇంగ్లీషువారి సైన్యమున్ను వస్తూవుండెను.

ఈప్రకారం వుభయ సైన్యములున్ను ప్రయాణమై పోతూవుండగా మీర్ కమ రుద్దీన్ గారి సైన్యమున్నవచ్చి ప్రవేశించెను. అటు తర్వాత ప్రయాణమైపోయి అక్కడ ఠాణావేసి అంతకు పూర్వంవున్న ఇంగ్లీషువారి ఠాణాను తీసివేసి అక్కడి నుంచి తిరునామలికి పోయి నాలుగు గుండ్లుకొట్టి కాలుమీద కోటతీసుకుని అక్కడి నుంచి తిరుపాతూరికివచ్చి అక్కడ మామిలియ్యతుచేసే గోహత్య శ్రీనివాసరావును తూకునవేసి పేరంకల్ అనే గ్రామం తీసుకుని అక్కడవుండే దుబాసిని పట్టుకొని సోల్జర్లు మొదలయిన వారిని విడిచిపెట్టి పైన వ్రాసిన దుబాసి త్యాగరాయ మొదలిని శ్రీరంగపట్టణముకు పంపిస్తూ వుండగా,

౯. ఇంతలో ఇంగ్లీషువారి సైన్యంతో లార్డ్ వాలీసు దొరగారు కనుమ యెక్కి వెంకటగిరి ఘాటుమీదనుంచి రాజ్యం లోపలికి వస్తున్నారని సమాచారం తెలిసి సైన్యంతోటి శ్రీరంగార్ పేట కనుమయెక్కి బెంగుళూరు దగ్గిరవచ్చి దిగెను. తర్వాత అక్కడవున్న ఆభరణములు మొదలయినవి శ్రీరంగపట్టాణికి పంపించెను. పూర్వం అక్కడ బహాదరు దినాలనుంచివున్న కిల్లేదారు సయ్యదు ఫీర్ అనే ఆయనను తీసివేసి బహాదరు ఖాన అనే కొత్త కిల్లేదారును నిశ్చయించి కొంత బారు కొంత అహపాను, ప్యాదాలనున్ను, మహమ్మదు ఖాన బక్షీ అనే ఆయననున్ను వుంచి వుండగా,

౧౦. ఇంగ్లీషువారి సైన్యంవచ్చి పేట తీసుకుని కోటమీద గుండ్లుకొట్టి యుద్ధం చేస్తూవుండగా, టీపూ సుల్తానుగారు కొంత సైన్యముత్తోకూడ ఫిరంగులు మొదలయినవి తీసుకుని మహార్నవమి మంటపం దగ్గిర ఫిరంగులుపెట్టి ఇంగ్లీషు వారి సైన్యంమీద గుండ్లుకొట్టి రాత్రి తిరిగి లష్కరుకు వచ్చెను.

౧౧. రెండోరోజు బెంగుళూరిలోవుండే బసవనిదేవళం దగ్గిర దిగివుండగా ఇంగ్లీషువారి తురుపు సవార్లువచ్చి యెదురు పడ్డందున కొన్ని తబేలాగుర్రాలనున్ను కొన్ని పెండేరీ గుర్రములనున్ను పంపించినందున వాండ్లు పరారి అయి పోయిరి. అటుతర్వాత సాధారణనామ సంవత్సర పాల్గుణ బహుళ ౩ సోమవారం రాత్రి ఇంగ్లీషువారు బెంగుళూరు కిల్లా హల్లాచేసి తీసుకునిరి. కిల్లేదారు బహాదరు ఖాన అహపాం వకడున్ను, బారుతుకిడి మహమ్మదు ఖాన మొదలయిన వాండ్లున్ను చచ్చిరి. జమ్ముష్ ముతసద్దీ కృష్ణరావు ఇంగ్లీషువారి స్వాధీనములో దొరికెను.

౧౨. మర్నాటిదినం సుల్తాను సైన్యం సమేతువెళ్లి ఆనెకల్లుకువచ్చి హైదరాబాదుకు వుత్తర ప్రత్యుత్తరములు జరిగించి అక్కడికి మహదే అల్లీఖానున్ని పంపించెను. ఇంగ్లీషువారి సైన్యానికి అప్పాజీరాం, దిలేర్‌దిల్ ఖానున్ని వంపిం

చిరి. అటుతర్వాత మేల్‌వాక అనే గ్రామం దగ్గిర ఇంగ్లీషువారి సైన్యంతోటి విరోధికృతు సంవత్సర చైత్రమాసముకు సరిఅయిన ౧౭౯౧ ఇంగ్లీషు సంవత్సరములో యుద్ధంచేసి గుండ్లకొట్టి త్యాముగొండ అనే గ్రామం దగ్గిరవచ్చి దిగెను.

